
# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 13 - జూన్ - 2025 : పేజీలు 12


## ఏడాది పాలనపై అనంతలో దేశం శ్రేణుల సంబరాలు



**అనంతపురం జూన్ 12 మనం న్యూస్ ప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అయిన సందర్భంగా గురు వారం అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.ఎమ్మెల్యే దగ్గు పాటివెంకటేశ్వర్లప్రసాద్ సూచ నలతో టి.డి.పి కార్యాలయంలో

మిగతా 2లో

# తన్మయి హత్యకు నిరసనగా.. అనంతలో కదం తొక్కిన గిరిజనులు



- ✦ వైసీపీ ఎస్టీ సెల్, గిరిజన నేతల భారీ ర్యాలీ
- ✦ అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు కొనసాగిన ర్యాలీ. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాల హోరు
- ✦ తన్మయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- ✦ రామగిరి మండలంలో అత్యాచారానికి గురైన దళిత బాలికకు న్యాయం చేయాలి
- ✦ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలి..తన్మయి తండ్రితో కలిసి డీఆర్ఓకు వినతిపత్రం
- ✦ ర్యాలీలో పాల్గొన్న కుంభా ఎమ్మెల్సీ రవిబాబు, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, జూన్ 12 మనం న్యూస్ ప్రతినిధి :** తన్మయి హత్యకు నిరసనగా అనంతపురం లో గిరిజనులు కదం తొక్కారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరెవరికీ జరగకూడ దంటూ నినదించారు. గిరిజన విద్యార్థిని తన్మయి హత్యకు నిరసనగా ప్రజలు వెల్లువలా తరలివచ్చి సంఘీభావం తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు రామగిరి మండలంలో అత్యాచారానికి గురైన దళిత బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం వైఎస్ఆర్సీపీ అనంత పురం జిల్లా ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో గిరిజన సంఘాల నేతలు, దళిత, గిరిజనులు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం నుంచి సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిలు హాజరై ర్యాలీగా కదిలారు. కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగించి అక్కడ కాసేపు బైఠాయించారు. అనంతరం తన్మయి తండ్రి లక్ష్మీపతితో కలిసి ఆర్డీఓ మలోలకు వినతిపత్రం అంద జేశారు. ఘటన జరిగిన తీరు, పోలీ సుల నిర్లక్ష్యాన్ని వివరించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం రామకృష్ణ కాలనీలో నివాసముంటున్న తన్మయి కుటుంబ సభ్యులను కుంభా రవిబాబు, అనంత వెంకటరామిరెడ్డి, తదితర నాయకులు పరామర్శించారు. అధైర్య పడొద్దని, తామంతా అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు.

**తన్మయిది ప్రభుత్వ హత్యే : కుంభా రవిబాబు**

గిరిజన విద్యార్థిని తన్మయిది ప్రభుత్వ హత్యేనని ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు ఆరోపిం చారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత సీఎం చంద్రబాబు వహించాలన్నారు. జూన్ 3వ తేదీ తన్మయి అదృశ్యమైతే తల్లిదండ్రులు మరుసటి రోజే ఫిర్యాదు చేశారనిఆయనగుర్తుచేశారు. అనుమా నం ఉన్న వారి పేర్లు చెప్పినా సరైన రీతిలో దర్యాప్తు జరగని కారణంగా 7వ తేదీ తన్మయి శవమై కనిపించిం దన్నారు. ఫోరెన్సిక్ రిపోర్ట్ లో

మిగతా 2లో

## ఏపీ కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉంది

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె జూన్ 12 మనంన్యూస్ :** శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన ఒకే ఒక్క సంవత్స రంలోనే ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయో గపడే అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవం తంగా అమలైనట్లు తెలిపారు. ముఖ్య ంగా పేదలకు, రైతులకు, మహిళలకు, యువతకు ఆశాజనకంగా నిలుస్తున్న ఈ పథకాలు రాష్ట్రాభివృద్ధికి దారి తీస్తున్నాయని అన్నారు.ప్రధానంగా చేపట్టిన కార్యక్రమాలు:నెలకు 64 లక్షల మందికి రూ.2720 కోట్ల పింఛన్ పంపిణీ – ఏటా రూ.34 వేల కోట్లు, డీఎస్సీ నోటిఫికేషన్

మిగతా 2లో

## నిర్మాణం పూర్తి అయి...నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలు




❍ కోట్ల రూపాయల ప్రజాధనం వృథా... వినియోగించుకోవడంలో అధికారుల వైఫల్యం

మండల పరిధిలోను మరియు పట్టణంలో ను నిరర్ధకంగా పడి ఉన్న కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను అధికారులు గాలికి వదిలేశారు. అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు ఆలనా పాలనకు నోచుకోక ఖాళీగా పడి ఉన్నాయి. మండల పరిధిలో విలువైన స్థలాలు నిరుపయోగంగా పడిఉన్నా అధికారులకు ఏమాత్రం పట్టకపోవడంతో ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి.వీటిని వినియోగించకపోవడంతో భవనాల చుట్టూ చెట్లు పెరిగి చెత్తతో నిండి విషపురుగులకు నిలయంగా మారాయి.గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన సేవలు, సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో కోట్లాది రూపాయల వ్యయంతో,

**గోరంట్ల జూన్ 12 మనం న్యూస్ :** గ్రామ సచివాలయాలు, విలేజ్ క్లినిక్ లు,రైతు భరోసా కేంద్రాలు నిర్మించిన భవనాలు, నేటికీ ప్రారంభించకపోవడంతో, నిరుపయోగంగా మారాయని ప్రజల నుండి బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామ సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, రైతు భరోసా కేంద్రాలు నిర్మించిన భవనాలు, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రాకపోవడంతో, తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. మండల పరిధిలో చాలా చోట్లమరియు గోరంట్ల పంచాయతీ పరిధిలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఎదురుగా, బాలుర పాఠశాల సమీపంలోనూ ,శివాలయం కాలనీ లోను, ఎంఆర్సి స్కూల్ సమీపంలో, మల్లాపల్లి పంచాయతీ గోరంట్ల జగనన్న కాలనీ సమీపము వద్ద ఇంకా మండల పరిధిలో పలు చోట్ల సచివాలయాలు రైతు, భరోసా కేంద్రాలు మరియు ఇతర ప్రభుత్వ భవనాలు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న, ఇంతవరకు భవనంప్రారంభించకపోవడంతో, దిష్టిబొమ్మలాగా తయారైందని ప్రజలు విమర్శిస్తున్నారు. రైతు లకు మెరుగైన సౌకర్యాలు లేకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారు. అధికారులు

మిగతా 2లో






## అమ్మాయిలు చాలా జాగ్రత్తగా, ధైర్యంగా ఉండాలి

- ➲ ఏదైనా జరిగితే వెంటనే పోలీసులకు తెలపాలి
- ➲ ఏపి మహిళా కమిషన్ ఛైర్పర్సన్ శైలజ



**అనంతపురం జూన్ 12 మనం న్యూస్ ప్రతినిధి:** నేటి కాలంలో అమ్మాయిలు చాలా జాగ్రత్తగా, ధైర్యంగా ఉండాలని ఏపీ మహిళా కమీషన్ చైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ సలహా ఇచ్చారు. గురువారం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఓ బాలికపై అత్యాచారం,మరో విద్యార్థిని హత్యకు గురి కావడం చాలా బాధా కరమన్నారు. ప్రేమించిన వ్యక్తిపెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసినందుకే

మిగతా 2లో

# తన్మయి హత్యకు నిరసనగా.. అనంతలో కదం తొక్కిన గిరిజనులు

5వ తేదీన తన్మయిని చంపేసి ఉండొచ్చని పేర్కొనడం జరిగిందన్నారు.మరి రెండ్రోజులు అమ్మాయి ఎక్కడ ఉంది? ఎవరి ఆధీనంలో ఉంది? అనే వివరాలను పోలీసులు ఎందుకు తెలియజేయ లేదన్నారు.

రాష్ట్రంలో కూటమి పభుత్వం అధికారంలోకి వచ్చాక సగటున రోజుకు ఇద్దరు మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. ఇంతటి దుర్మార్గ పాలన ఏపీలో చరిత్రలో ఎన్నడూ లేదన్నారు. చట్టాలను, అధికారాన్ని చేతుల్లో తీసుకుని ప్రభుత్వ పెద్దలు అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. తన్మయి కుటుంబ సభ్యులు నలుగురు వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేశారని,కనుక వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. తన్మయి మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించాలన్నారు. ఆమె కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో వైఎస్ఆర్సీపీ, ప్రజాసంఘాలు, గిరిజన సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు.

**రాష్ట్ర హోంమంత్రి నిస్సహాయంగా మాట్లాడతారా?..అనంత వెంకటరామిరెడ్డి**

రాష్ట్రంలో మహిళలు, బాలికలపై అత్యాచారాలు..హత్యలు జరుగుతుంటే నా వద్ద లాఠీ లేదు.. తుపాకీ లేదంటూ హోంమంత్రి మాట్లాడుతున్న తీరు ఆక్షేపణీయమని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీలను విమర్శించడానికే ఆమెకు మంత్రి పదవి ఇచ్చారన్నారు. తన్మయి హత్య ఘటనలో సీఐని సస్పెండ్ చేసినంత మాత్రాన తమ పోరాటం ఆగదన్నారు. ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఐదు సెంట్ల స్థలం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున



ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ వాళ్లు చెప్పిందే వేదంగా పోలీస్, రెవెన్యూ వ్యవస్థలు పని చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఏడాది వ్యవధిలో 188 మంది మహిళలపై అత్యాచారాలు, 15 మంది మహిళల హత్యలు జరిగాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గిరిజన విద్యార్థిని హత్య, దళిత అమ్మాయిపై అత్యాచారం ఘటనలు అమానుష చర్యగా ఆయన అభివర్ణించారు. తన్మయి అదృశ్యం తర్వాత అనుమానితుల పేర్లు చెప్పినా సరైన దర్యాప్తు జరగలేదన్నారు. ఇది ముమ్మాటికీ సర్కారీ హత్యయేనని అన్నారు. పోస్టుమార్టం కూడా సరిగా చేయలేదని కనుక రీపోస్టుమార్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రామగిరి మండలంలో దళిత బాలికపై సామూహిక అత్యాచారం జరిగిందని, ఈ ఘటన జరిగిన గ్రామం తెలుగుదేశం పార్టీకి పట్టున్న ప్రాంతమన్నారు. అందుకే ఎవరూ నోరు తెరవలేని పరిస్థితి నెలకొందన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు కలిసి బాధిత బాలికతో మాట్లాడేందుకు ప్రయత్నించినా అడ్డుకుంటున్నారన్నారు.

**జిల్లా కలెక్టర్‌కు తీరిక లేదా? సాకే చంద్రశేఖర్**

అనంతపురం కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోనే రామకృష్ణకాలనీ ఉందని, అక్కడే తన్మయి కుటుంబం నివాసం ఉంటోందని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా అధికారిగా బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి కలెక్టర్‌కు తీరిక లేదా? అని ఆయన ప్రశ్నించారు. దళితులు, గిరిజనులుంటే అంత చిన్నచూపా? అని అన్నారు. తన్మయి హత్య పోలీసుల నిర్లక్ష్యం కారణంగా జరిగిందని, కేవలం సీఐని సస్పెండ్ చేస్తే సరిపోదన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. వైసీపీ హయాంలో ఇలాంటి ఘటనలు జరిగితే బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందేదని ఆయన గుర్తు చేశారు. యువగళం పాదయాత్రలో గిరిజన, దళితులకు న్యాయం చేస్తామని నారా లోకేష్ హామీలు ఇచ్చారని, కానీ కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిగా అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. గతంలో 30 వేల మంది మహిళల ఆచూకీ కన్పించకుండా పోయిందని మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడికి వెళ్లారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తన్మయి కుటుంబాన్ని ఆదుకోవాలని, లేనిపక్షంలో దళిత, గిరిజన సంఘాలతోకలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

**న్యాయం జరిగే వరకు పోరాటం..శ్రీనివాస బాబు నాయక్.**

తన్మయి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసబాబు నాయక్ అన్నారు.కూటమి ప్రభుత్వంలో దళిత, గిరిజనులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయన్నారు. మహిళా హోంమంత్రి ఉన్నా మహిళలకు భద్రత లేదన్నారు. తక్షణం తన్మయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**పోలీస్ వ్యవస్థ తలదించుకోవాలి..: గుండా సురేంద్ర**

బంగారు భవిష్యత్ ఉన్న గిరిజన విద్యార్థిని తన్మయి హత్యకు గురికావడం దారుణమని మాజీ ట్రైకార్ చైర్మన్ గుండా సురేంద్ర అన్నారు. ఇందులో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పోలీస్ వ్యవస్థ తలదించుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ ఎస్టీ సెల్ నాయకులు సాకే శ్రీనివాసులు, గోవిందు నాయక్, గుజ్జల శివయ్య, గుజ్జల లక్ష్మణ్‌కుమార్, సాకే రాజశేఖర్, రాజు నాయక్, మోహన్ నాయక్, గౌతంనాయక్, అశ్వర్థనాయక్, అంజనమూర్తి, సాకే రాజు, సాకే మురళి, సాకే శివశంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, జెడ్పీటీసీ సభ్యుడు పాలే జయరాం నాయక్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు గుజ్జల శివయ్య, తిక్కయ్య, మిద్దె నగేష్, గిరిజన సంఘాలు నాయకులు సాకే గోవిందు, ఆదిశేషు, సాకే చిరంజీవి, గుజ్జల నాగ రాజు, వైసీపీ మహిళా నేతలు చందలేఖ, శోభాబాయి, శోభరాణి, దేవి, ఉష తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణం పూర్తి అయి...నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలు

ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గోరంట్లలో పాత భవనాలు చావడిలోనూ, సిరి కల్చర్ ఆఫీస్ లోను సేవలందిస్తున్న సచివాలయాలు పూర్తిగా దెబ్బతిన్నాయి వర్షం వస్తే నీరు లోనికి వచ్చే విధంగా తయారైయ్యాయి. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నిరుపయోగంగా పడ్డ ప్రభుత్వ భవనాలు...ఆ తర్వాత వచ్చిన తెలుగు దేశం పట్టించుకోలేదు. కూడా దీనిని పట్టించుకోలేదు. అప్పటి నుంచి ఈ భవనాలు ప్రారంభానికి ఎదురుచూస్తున్నాయి. ఈ విధమైన భవనాలను వినియోగంలోకి తెచ్చి కార్యాలయాలకు వినియోగించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను విలేజ్ క్లినిక్లను అందుబాటులో తీసుకొని రావాలని ప్రజలు కోరుతున్నారు



## జర్నలిస్టుపై దాడులు, బెదిరింపులు

**అనంతపురం జూన్ 12 మనంన్యూస్** : ప్రభుత్వ అండతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఇసుక,బియ్యం అక్రమ రవాణా పై వార్తలు రాస్తుండడంతో అక్రమార్కుల ఆగడాలకు అధికారులు చెక్కు పెడుతున్నారు. జీర్ణించుకోలేని అక్రమ వ్యాపారులు రాజకీయ నాయకుల అండదండలతో విలేకరులపై దాడులకు దిగుతున్నారు. విలేకరిపై దురుసుగా ప్రవర్తించి దాడి చేసేందుకు యత్నించారు. గుంతకల్లు నియోజకవర్గంలోని గుత్తి, పామిడి, గుంతకల్ మండలాల్లో జరుగుతున్న అక్రమ బియ్యం వ్యాపారం, మట్కా, గంజాయి, ఇసుక రవాణాపై ఇటీవల మనం కథనాలు ప్రచురితం కావడంతో అక్రమార్కులుదాడులకు దిగుతున్నారు. అంతేకాకుండా అధికారులు కూడా రాజకీయ నాయకుల వర్తిల్లకు ఏం చేయలేని పరిస్థితి ధోరణిలో వ్యవహరిస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. ఇసుక మట్టి అక్రమ రవణాలు చేస్తున్న అధికారులు పట్టి పట్టినట్టుగా వివరిస్తున్నారని, రేషన్ బియ్యం అక్రమ రవాణా నందు రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించి 50 కిలోల బస్తాలు 120 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రెండు వారాలు కావస్తోంది అయినా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం కొనసాగుతూనే ఉంది అంటే అధికారులకు ఎవరెవరికిఎంతఅందుతుందోఅనిప్రజల ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారులు ఈ విషయంపై స్పందించాలని నియోజవర్గం ప్రజలు కోరుతున్నారు.

## అమ్మాయిలు చాలా జాగ్రత్తగా, ధైర్యంగా ఉండాలి

విద్యార్థిని హత్య జరిగిందన్నారు. కనుక నేటి సమాజంలో అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. తల్లిదండ్రులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అనంతపురం పాతూరుకు చెందిన తన్మయి హత్య కేసులో విచారణ కొనసాగుతోందన్నారు. తన్మయి తల్లి దండ్రులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినప్పటికీ సకాలంలో చర్యలు చేపట్టకుండా వన్ టౌన్ సీఐ నిర్లక్ష్యం చేశారని కనుకనే అతడిని సస్పెండ్ చేశామన్నారు.శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లి లో ఓ బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం జరగడం దారుణమన్నారు. ఈ కేసులో ఇప్పటివరకూ 16 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్?కు పంపారన్నారు.మరో ఇద్దరిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు. సమాజంలో ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని, ఏదైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా181 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరంలేదన్నారు.ప్రభుత్వంఅన్నివిధాలుగా స్త్రీలకు రక్షణ కల్పిస్తుందన్నారు.

## ఏడాది పాలనపై అనంతలో దేశం శ్రేణుల సంబరాలు

సంబరాలు జరుపుకున్నారు. తొలుతఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.జై చంద్రబాబు, జై నారా లోకేష్ వంటి నినాదాలు చేశారు.కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు దేశం నాయకులు మాట్లాడుతూ నగరాభివృద్ధి అంటే ఏంటో ఏడాదిలోపు ఎమ్మెల్యే దగ్గుపాటి చేసి చూపించారన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు నరకం చూశారన్నారు. రాష్ట్రానికిసమర్థవంతుడైన చంద్రబాబు నాయుడు సీఎంగా సుపరిపాలన అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన కొనసాగుతోందన్నారు. పింఛన్ల పెంపు, డీఎస్సీ పోస్టుల భర్తీ, అమ్మకి వందనం అమలు చేస్తున్నార న్నారు. ప్రజలకిచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తున్నారన్నారు.డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సుస్థిర పాలన సాధ్యం అయ్యిందన్నారు. వైసిపి నాయకులు అమరావతి మహిళల గురించి హీనంగా మాట్లాడారన్నారు.ఇలాంటి హీనులు, నీచులు తిరిగి అధికారంలోకి రాకూడదని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.



## ఏపీ కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉంది

ద్వారా 16,347 ఉద్యోగాలు, దీపం-2 ద్వారా ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు – రూ.2684 కోట్ల వ్యయం, రోడ్ల గంతుల పూడ్చే కార్యక్రమంలో 20 వేల కిమీ రోడ్ల మరమ్మతులకు రూ.1200 కోట్లు, మత్స్యకారులకు రూ.259 కోట్ల ఆర్థిక సాయం, అన్న క్యాంటీన్లు – ప్రస్తుతం 203, త్వరలో మరో 61 ప్రారంభం, ధాన్యం కొనుగోలుకు 8.5 లక్షల రైతులకు రూ.13,584 కోట్ల చెల్లింపు, గ్రామీణ పంచాయతీల అభివృద్ధికి రూ.990 కోట్లు , రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లతో గ్రామాల్లో 30,000 పనులకు శ్రీకారం, విశాఖ రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర సహాయంతో రూ.12,500 కోట్లు, శ్రీ సిటీ, అనకాపల్లి, రామాయపట్నం వంటి ప్రాంతాల్లో మౌలిక పారిశ్రామిక అభివృద్ధి, 175 నియోజకవర్గాల్లో పార్కుల ఏర్పాటుకు పునాదులు, డ్రిప్ వ్యవస్థ పై 90% సబ్సిడీతో పంపిణీ, పాడి రైతులకు షెడ్లు, విద్యుత్ రంగంలో వాతావరణ అనుకూల విధానాలు – వేద విద్యార్థులకు, ఇమామ్‌లకు గౌరవ వేతనాలు, మహిళల రక్షణ కోసం శక్తి టీమ్‌లు, డ్రగ్స్‌పై "ఈగల్" విభాగం, "తల్లికి వందనం", "అన్నదాత" వంటి పథకాలు ప్రారంభానికి సిద్ధం, రాష్ట్రానికి రూ.72,000 కోట్ల హైవే ప్రాజెక్టులు, రూ.70,000 కోట్ల రైల్వే అభివృద్ధిఈసందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు:మా కూటమి ప్రభుత్వం వాగ్దానాలు చేసినట్లుగానే, వార్షిక కాలపరిమితిలో అనేక పథకాలు అమలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంది. శింగనమల నియోజక వర్గానికిమరింతనిధులు,అభివృద్ధిఅవకాశాలుతీసుకురావడంనాముఖ్య లక్ష్య ం." అంతేకాకుండా, కేంద్రంతో సమన్వయం కలిగి రాష్ట్రానికి పెట్టుబడులు, నిధులురాబట్టడంలోముఖ్యమంత్రినేతృత్వంప్రశంసనీయంఅనిఆమె పేర్కొన్నారు.

## గుత్తి పది సప్లిమెంటరీ ఫలితాలలో సత్తా చాటిన కెఎస్‌కె ట్యూషన్ సెంటర్ విద్యార్థులు

**గుత్తి రూరల్ జూన్ 12 మనంన్యూస్** :

గుత్తి ఆర్‌యస్‌లో స్థాపించిన కెఎస్ కె ట్యూషన్ సెంటర్ల నందు గురువారం విడుదలైన పది సప్లిమెంటరీ ఫలితాలలో కె ఎస్ కె ట్యూషన్ సెంటర్ విద్యార్థుల ప్రతిభ చాటారు.దీంతో కె.ఎస్.కె ట్యూషన్ సెంటర్ల అధినేత సునీల్ కుమార్ మాట్లాడుతూ.. పదోతరగతి సప్లమెంటరీ పరీక్షలు 30 మందికి పరీక్షలు రాయిగా 30 మంది ఉత్తీర్ణత సాధించి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక ట్యూషన్ సంస్థ కె ఎస్ కె ట్యూషన్ సెంటర్ అని , ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలని ముమ్మందు కూడ విద్యార్థులందరూ ఉన్నత స్థాయిలో రాణిం చాలని ,మమ్మల్ని నమ్మి ట్యూషన్ లో చేర్పించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు.అలాగే ఇందుకు కృషిచేసిన ఉపాధ్యాయునీ, ఉపాధ్యా యులకుకెఎస్‌కెవిద్యాసంస్థల అధినేత సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం

■ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన పయ్యావుల ■ 90 కోట్లతో బుది గుమ్మ బ్రిడ్జి నిర్మాణానికి జీవో జారీ ■ పయ్యావుల చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం

■ వచ్చే నాలుగేళ్లలో మరెన్నో సంక్షేమ ఫలాలు ■ తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి బి. మల్లికార్జున, సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, ఎంపీపీ పెద్దన్న



**బెలుగుప్ప మార్చి 12 మనంన్యూస్ :** అభివృద్ధి సంక్షేమమే మా ప్రభుత్వ చేయమంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన మా పయ్యావుల అని 91 కోట్లతో బుదిగుమ్మ బ్రిడ్జి నిర్మాణానికి జీవో జారీ చేసిన తమ నేత పయ్యావుల అంటూ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బి మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా పూజలు నిర్వహించి , పూల దండలు వేసి తర్వాత పయ్యావుల కేశవ్‌చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ అధికారం వచ్చిన సంవత్సరానికి బెలుగుప్ప మండలంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. గత 25 సంవత్సరాల నుండి మన చిరకాల కోరిక ఇప్పటికి తీరింది అన్నారు. ఎలక్షన్లలో బూదిగుమ్మ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుని బ్రిడ్జి నిర్మాణానికి 91 కోట్లు రూపాయలతో జీవోను జారీ చేశారన్నారు. అదేవిధంగా బెలుగుప్ప మండలంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన సంవత్సరం లోపే 3 కోట్ల 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లు అదేవిధంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం పనులు పూర్తి చేసి ప్రారంభించామన్నారు. అదేవిధంగా కోనంపల్లి నుండి విరుపా పల్లి వరకు 2 కోట్లతో తారు రోడ్డు అదేవిధంగా బూదిగుమ్మ నుండి నుండి రామ సాగరం వరకు 2.50కోట్లతో తారు రోడ్ల కు నిధులు మంజూరయ్య ఆయన అన్నారు. అంతేకాకుండా నాబార్డు కింద ఆవులన్న గ్రామానికి 25 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూర య్యాయని ఆయన తెలిపారు. అదేవిధంగా కోటి 50 లక్షల రూపాయలతో కాలువపల్లి నుండి కోనంపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణానికి కూడా నిధులు మంజూరు అయ్యాయని వారు తెలిపారు. అభివృద్ధి తోపాటు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మనము ఎప్పుడు ఎప్పుడా అని ఎదురుచూస్తున్న తల్లికి వందనం అనే పథకం ఈరోజు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల మన కల బూదిగుమ్మ బ్రిడ్జి నేటితో తీరింది అన్నారు. పయ్యావుల కేశవ్ ఆర్థిక శాఖ మంత్రిగా పదివి బాధ్యతలు చేపట్టిన సంవత్సరానికే 91 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి మండలంలో నీ ప్రజలలో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారు. అత్యవసరమైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే దాదాపు 60 కిలోమీటర్లు ప్రయాణం చేసేవారమని ఇప్పుడు బూదుగుమ్మ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే కేవలం 45 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని గంటలోపే జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చు అన్నారు. అదేవిధంగా ఎంపీపీ పెద్దన్న మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ 4000 రూపాయలు పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవని ఒక ఆంధ్రప్రదేశ్ లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లను అందిస్తున్నాన్నారు. అంతేకాకుండా సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు ఈ నెలలోనే ఇస్తున్నారన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులు మున్ముందు కూడా ఇలాగే కొనసాగాలని మనమందరం సహాయ సహకారాలు పయ్యావుల సోదరులకు అందించేందుకు కృషి చేద్దామన్నారు. భవిష్యత్తులో మనమందరం పయ్యావుల సోదరుల బాటలోనే మనం అందరం నడుద్దామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన జగన్మోహన్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించలేదని పిచ్చివాని చేతికి రాయి ఇచ్చిన విధంగా పరిపాలన సాగించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో సిసి రోడ్లు గాని ,కాలువ పనులు గాని, చేపట్టలేదని కనీసం ఒక్క గంప మట్టిని కూడా తవ్వలేదన్నారు. మండల కేంద్రంలో ఎన్నో ఏళ్ల నుండి స్మశాన వాటికకు సరైన రహదా లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని, ప్రభుత్వం వచ్చిన వెంటనే నిధులు లేకున్న మండల కేంద్రానికి చెందిన జిల్లా కార్యదర్శి మల్లికార్జున జిల్లా నాయకులు పెద్దతిప్పయ్య, లు స్మశాన వాటికకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని ప్రజల నుండి అభినందనలు కూడా అందుకున్నారన్నారు. అంతేకాకుండా బెలుగుప్ప మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ అస్తవ్యస్తంగా ఉండేదని దానిని ఒక క్రమ పద్ధతిలో పెట్టిన ఘనత బెలుగుప్ప బ్రదర్స్ కే దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో దుద్దేకుంట వైస్ ఎంపీపీ తిమ్మప్ప ,మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్ కోనంపల్లి గ్రామానికి చెందిన ప్రతాప్ నాయుడు, పురుషోత్తమ నాయుడు, నక్కలపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరమణ, కాలుపల్లి మాజీ సర్పంచ్ మల్లికార్జున నాయక్, రాయలసీమ నాయి బ్రాహ్మణుల కన్వీనర్ మంగలి ధనంజయ, మండల ఎస్సీ సెల్ నాయకులు నడిమింటి తిప్పేస్వామి, బెలుగుప్ప తాండ మాజీ ఎంపీటీసీ మాజీ ఎంపీటీసీ లక్ష్మీబాయి, గుండ్లపల్లి దేవప్ప, అంకంపల్లిఆదిశేషు,అంగడి శ్రీరాములు, బైనే నారాయణి, అంతేకాకుండా వందలాది మంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సున్నితమైన విషయాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

■ బాధితుల విషయంలో సంయమనం పాటించాలి ■ రాజకీయ పార్టీలకు ప్రజా సంఘాలకు ఎస్పీ సూచన

■ అనుమతులు లేకుండా ధర్నాలు రాస్తారోకోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం ■ జిల్లా ఎస్పీ వి రత్న

**పుట్టపర్తి జూన్ 12 మనం న్యూస్ :** సున్నితమైన విషయాలలో బాధిత కుటుంబాలను మరింత బాధపెట్టే విధంగా వ్యవహరిస్తూ , ధర్నాలు రాస్తారోకోలు చేపడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వి.రత్న హెచ్చరించారు. రామగిరి మండలంలో బాధితుల పరామర్శ పేరుతో పోలీసుల అనుమతులు లేకుండా ధర్నాలు రాస్తారోకోలు చేపట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిపై పోలీస్ శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని,బాధితులకు న్యాయం చేసేందుకు



చట్టం ఉందని, మైనర్ బాలిక సంఘటన విషయాన్ని రాజకీయ పార్టీల నాయకులు ఆందోళనలు చేయడం ద్వారా బాధితుల వివరాలు బహిర్గతమై వారు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని, బాధితుల హక్కులకు ఎటువంటి భంగం కలిగించకుండావ్యవహరించాలని, ఈ విషయాన్ని సెన్సిటివ్ విషయంగా పరిగణించి ఆందోళనలు, నిరసనలు చేయకూడదని ఎస్పీ సూచించారు. అలా ఎవరైనా వ్యవహరిస్తే అటువంటి వారిపై పోలీస్ శాఖా పరమైన చర్యలు తప్పవని ఎస్పీ తెలిపారు.

## నూతన సిడిపిఓ చల్లా లలిత



**సింగనమల జూన్ 12 మనం న్యూస్ :** శింగనమల మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా చల్లా లలిత బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సిడిపిఓగా విధులు నిర్వహిస్తున్న ఉమా శంకరమ్మ సాధారణ బదిలీలో భాగంగా అనంతపురంరూరల్‌కు బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో అనంతపురం అర్బన్ సిడిపిఓగా పనిచేస్తున్న చల్లా లలిత సింగనమల మండల ఐసిడిఎస్ ప్రాజెక్టుసిడిపిఓగాబాధ్యతలు స్వీకరించారు

## చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టిడిపి నాయకులు

**సింగనమల జూన్ 12 మనంన్యూస్ :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిఏడాదికాలంపూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలోగురువారంనిర్వహించిన సుపరిపాలనకు ఏడాది కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ. టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి శాలిని. మాజీ మండల కన్వీనర్ చిదంబరదొర.గోరంట్లమారుతినాయుడు. సి వెంకటేశు. మాసూలు చంద్రమోహన్. గుర్రం లక్ష్మీనారాయణ. ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ. మట్లగొంది సర్పంచ్ రమేష్. బ్యాల్లసుదర్శన్. అట్టే శ్రీనివాసులు. మట్లగొంది అనిల్. అట్టే రామాంజనేయులు.కొయ్యగూరపెద్దన్న.డీలర్లుసత్యనారాయణ.శివ. మహబూబ్‌బాషాచిన్నజాలలపురంసుధాకర్. వెంకటరమణ. నాగరాజు. ఆంజనేయులు. వీరాంజనేయులు. భాష. కూరాకు రాముడు. హనుమంతు. తదితరులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



# అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం





**ఆత్మకూరు జూన్ 12 మనం న్యూస్ :** విద్యాభివృద్ధి ద్యేయంగా తాము పని చేస్తామని హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు గురువారం మండల కేంద్రంలో విద్యార్థులకు పాఠశాల కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధి కోసం సమిష్టిగా పాటుపడుతున్నారన్నారు విద్యార్థి విద్యార్థినీల సౌకర్యార్థం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు ఇందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలవిద్యార్థి విద్యార్థినీలకు పంపిణీ చేపట్టారన్నారు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు ప్రభుత్వం అన్యమైనస్థితిలోఅందించడంతోపిల్లల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు పిల్లలే రేపటి తరాలకు బాటలని కొనియాడారు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలనికోరారుఅనంతరం ఇట్లు అందజేశారుఅలాగేమండలంలోని తలుకూరు మదిగుబ్బ సనప ముట్టాల తోపుదుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు మండల పరిషత్ పాఠశాలలో కూడా ఆయా గ్రామాల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు నరసింహారెడ్డి ఆయా పాఠశాల హెచ్ఎంలు ఉపాధ్యాయులు మండల నాయకులుపాల్గొన్నారు.

## రాప్తాడులో తెదేపా నాయకుల సంబరాలు



**రాప్తాడు,జూన్ 12,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా రాప్తాడులో తెలుగుదేశం పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన ముగిసి నేటికి ఏడాది పూర్తి అయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుపరిపాలన-స్వర్ణాంధ్ర లక్ష్యంగా రాష్ట్రం ముందడుగు వేస్తోందన్నారు. సార్వత్రిక ఎన్నికలల్లో ప్రకటించిన హామీలు తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. సామాజిక పెన్షన్ల పెంపు,అన్న క్యాంటీన్ల నిర్మాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం, ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో దాదాపు 90 శాతం సూపర్ సిక్స్ హామీలు అన్నింటిని అమలు చేస్తున్నామన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో రెట్టింపు అభివృద్ధి పనులు చేయించి అందుబాటులోని ఉంచుతామన్నారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.సంబరాల్లో సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, వార్డ్ మెంబర్లు, స్టోర్ డీలర్లు,అసిస్టెంట్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూలకుంటలో రాయితీ వేరుశనగ విత్తన కాయల పంపిణీ



**హిందూపురం రూరల్ జూన్12 మనంన్యూస్** : స్థానిక రూరల్ మండలం పరిధి లోగల పూలకుంట గ్రామములో గురువారం రాయితీ వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమం మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్ధ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పూలకుంట రైతు సేవా కేంద్రం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తి గత సహాయకుడు వీరయ్య హాజరై మాట్లాడుతూ రైతులందరు ఈ రాయితీ వేరుశనగ విత్తనం తీసుకుని వ్యవసాయ అధికారులు సూచనలు పాటించి పంటల సాగు చేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, తూమకుంట సర్పంచ్ రత్నమ్మ భర్త చెక్కిరప్ప, ఉమాశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరమణ, రామక్రిష్ణ రెడ్డి , మల్లప్ప, అంజినప్ప, ,గోపాల్ రెడ్డి,నాగిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్, వారి సిబ్బంది దీప, అనిత. రాజేష్ రైతు సోదరులు తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంవత్సర పాలన వార్షికోత్సవం

**ఆత్మకూరు జూన్ 12 మనం న్యూస్ :** మండల కేంద్రం ఆత్మకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వం సంవత్సర పరిపాలన వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు శ్రీనివాసులు మాజీ కన్వీనర్ అలమాసి సూరి సీనియర్ నాయకులు మాధవరెడ్డి ప్రభాకర్ రెడ్డి అశ్వర్థ నారాయణ తిక్క స్వామి మూడిన్ల ఆ దెబ్బ రాందాసు కందుల ఓబుల పతి కాయగూరల ఓబుల పతి ఉమాపతి మనోరంజన్ మంద హక్కులన్నా గాలి నరసింహులు పిల్లల వేణుగోపాల్ ఏరి స్వామి పెద్ద లక్ష్మమ్మ సరళ డీలర్ పోతన్న నాయి బ్రాహ్మణ కమిటీ సభ్యులు ఆనందు దుబ్బ రవీందర్ రెడ్డి తుబ్బ సుధాకర్ రెడ్డి బొమ్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



## మతాలకి అతీతంగా అందరూ దర్శించుకునే దర్గా



### దర్గాను సందర్శించి మొక్కులు తీర్చుకున్న భక్తులు

**బొమ్మనహల్ జూన్ 12 మనం న్యూస్ :** మనదేశంలో మతాలకి అతీతంగా అందరూ వెళ్లే దేవాలయాలు, చర్చులు, దర్గాలు చాలా తక్కువే అని చెప్పవచ్చు.ఇలా మతాలకు అతీతంగా హిందూ, ముస్లిం ఒక్క చోట అందరూ కలిసి ఎవరి పద్ధతిలో వారు దర్శించుకునే దర్గాలలో మండలం లోని దర్గా హొన్నూర్ గ్రామంలో వెలసిన వన్నూర్ వలి దర్గా ఒకటని చెప్పవచ్చు.ఇక పూర్తి వివరాలకు వెళితే మండల పరిధిలోని దర్గా హొనూరు గ్రామంలో వన్నూరు వలి దర్గాకు ప్రతి గురువారం ఇతర రాష్ట్రాలు, చుట్టుపక్కల గ్రామాల నుండి మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున సందర్శించి స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకుంటారు. ఎందుకంటే ఇక్కడి స్వామివారిని దర్శించుకుని మనసులో వారి కోరికలను అనుకుంటే తీరుతాయని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో భక్తులు వారి కోరిన కోరికలు నెరవేర్చిన వెంటనే స్వామివారికి చక్కెర, పూల మాలలు, కందిర వంటి భక్తులు వారి వారి శాయశక్తులను బట్టి స్వామివారికి సమర్పించి మొక్కుబడులు తీర్చుకుంటారని అక్కడి వారు తెలిపారు. నేడు గురువారం కావడంతో స్వామివారికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## విద్యార్థులకు" సర్వేపల్లి రాధాకృష్ణనన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ

**బొమ్మనహల్ జూన్ 12 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలయందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థుల కిట్లు" పంపిణీకార్యక్రమాన్నిఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మండల విద్యా అధికారి-2 మల్లికార్జున సమక్షంలో గురువారం ఆ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో



విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు ఉచిత కిట్లను పంపిణీ చేసిందని పేర్కొన్నారు.ఈ మేరకు నేడు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్ లో విద్యార్థులకు బ్యాగులు, బూట్లు, బెల్టులు, యూనిఫామ్ క్లాత్,నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు చేస్తోంది. కావున పేదల విద్యార్థుల కొరకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పం తో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలు కోట్లు వెచ్చించి ఖర్చు చేస్తోంది. కావున ప్రతి విద్యార్థి ప్రభుత్వం ఆశలను ఆశయాలను నెరవేర్చే దిశగా మంచి విద్యను అర్జించి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు పొంది ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులకు పలు అంశాలను వివరిస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పాఠశాల కమిటీ మెంబర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'సుంకర గోపికృష్ణ'పై వేటు

### పెట్రోల్ బంకుల్లో చిప్పులు పట్టుబడిన నేపథ్యంలో టెక్నీషియన్ పై చర్యలు తీసుకున్న కంపెనీ

**అనంతపురం జూన్ 12 మనం న్యూస్ :** అనంతపురం జిల్లాలో పెట్రోల్ బంకుల్లో చిప్ పట్టబడడం రాష్ట్రంలో సంచలనం రేపింది. ఈ చిప్పులు పెట్టిన బంకుల నుంచి టెక్నీషియన్ గోపికృష్ణ పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని పెట్రోల్ బంకుల నిర్వాహకులకు సహకరించాడని ప్రచారం జరిగింది. వినియోగదారులకు మోసం చేసి కోట్ల రూపాయలు కొల్లగొట్టిన అక్రమార్కులకు సుంకర గోపికృష్ణ సహకారం ఉందని కంపెనీకి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెళ్లాయి. అనంతపురం జిల్లాలో గోపికృష్ణ ఏరియాలో చిప్పులు ఉన్న పెట్రోలు బంకుల నుంచి గోపికృష్ణకు నెల వారి మామూలు ఇచ్చి అక్రమార్కులు వినియోగదారులను దోచుకున్నారని మీడియాలో కథనాలు కూడా వచ్చాయి. పెద్ద మొత్తంలో డబ్బులు అందుతుండడంతో సుంకర గోపికృష్ణ చిప్పుల వ్యవహారాన్ని అత్యంత గోప్యంగా ఉంచేవాడు. విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో చిప్‌లు పట్టుబడడంతో గోపికృష్ణ బండారం బట్టబయలైంది. పంపుల్లో చిప్ ఉన్నట్లు గుర్తించే ఏకైక ఉద్యోగి టెక్నీషియన్ మాత్రమే. చిప్ ఉన్న విషయాన్ని బయట పెట్టకుండా టెక్నీషియన్ గోపికృష్ణ అక్రమార్కులతో డీల్ కుదుర్చుకునేవాడు. దీంతో వినియోగదారులు పెద్ద ఎత్తున మోసపోయారు. చిప్పులు ఉన్న బంకుల నుంచి అక్రమంగా వచ్చిన డబ్బులతో సుంకర గోపికృష్ణ విలాసవంతమైన జీవితం గడిపేవాడు. సొంత కారుకు ఇంధనం ఉచితంగా పట్టాలని డీలర్లను వేధించేవాడు. డబ్బుల కోసం కూడా డీలర్లను ఇబ్బంది పెట్టేవాడు. డబ్బులు ఇవ్వని డీలర్ల పంపులు పని చేయకుండా, ఇన్ ప్రింట్‌మోడ్‌పడేవిధంగా చేసి డీలర్లను వేధించాడు. ఇవన్నీ కంపెనీ దృష్టికి వెళ్లడంతో సుంకర గోపికృష్ణను మొదట అనంతపురం జిల్లా నుంచి ఉమ్మడి జిల్లాకు బదిలీ చేశారు. ఇతని కారణంగా కంపెనీ ప్రతిష్టకు భంగం వాటిల్లడంతో ఉద్యోగం నుంచి తొలగించినట్లు తెలిసింది. అనంతపురం జిల్లాలో పెట్రోల్ బంకులపై వినియోగదారులకు అనేకమైనఅనుమానాలకుగోపికృష్ణ కారణమయ్యాడు. అయితే నియోగదా రులకు నష్టం వాటిల్లకుండా, ఏ ఒక్క వినియోగదా రుడు కూడా మోసానికి గురి కాకుండా ఉండాలనే లీగల్ మెటాలజీ శాఖ ఉద్దేశాన్ని ఆ శాఖ అనంతపురం అసిస్టెంట్ కంట్రోలర్ పగడాల సుధాకర్ అమలు చేస్తున్నాడు. పెట్రోల్ బంకులపై వినియోగదారులకు ఉన్న అనుమానాలను పోగొట్టేందుకు గత నెలలో లీగల్ మెట్రాలజీ వారోత్సవాలను ఉమ్మడి అనంతపురం జిల్లాలో అత్యంత విజయవంతంగా నిర్వహించాడు.లీగల్‌మెట్రాలజీ పై జిల్లా ప్రజలకు, డీలర్లకుఅవగాహనకల్పించాడు. ప్రస్తుతం పెట్రోల్ బంకుల్లో ఏ చిన్న అవకతవకలకు కూడా ఆస్కారం లేకుండా పంపులను లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ పగడాల సుధాకర్ దగ్గర ఉండి క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం స్టాంపింగ్ రెన్యువల్ కు సంబంధించిన సీలు వేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వ విజయోత్సవ కార్యక్రమంలో కందికుంట

### మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ టీడీపీ లీడర్లు కలిసి కేక్ కట్టింగ్



**కదిరి,జూన్ 12(మనంన్యూస్):** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా కదిరి పట్టణం ఆర్ అండ్ గృహం నందు కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా కేక్ కట్ చేసి ఘనంగా విజయోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది.ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎర్పడిన శుభ సందర్భంలో భాగంగా ఒక సంవత్సరం పాలన ముగియడంతో ప్రజలకు మెచ్చిన ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం కనుక సంక్షేమపాలనదిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడిలోటుబడ్జెటలోఉన్నఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని దృఢ సంకల్పంతో ఒక పక్కన అభివృద్ధి ఒకపక్క సంక్షేమం, రెండు జోడెద్దుల స్వారీ లో భాగంగా ప్రయత్నిస్తున్నారని, ప్రజల్లో ఎటువంటి అపోహలాలకు లొంగకుండా ఈ నెలలోనే రెండు పథకాలు అమలు చేసేకి ప్రణాళిక సిద్ధపడి ఉందని, ఈ సందర్భంగాతెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిపి .వి .పవన్ కుమార్ రెడ్డి, పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, కన్సిలర్లు, పట్టణ టీడీపీ నేతలు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మా పిల్లల్ని బడి లేక పనులకు పంపుతున్నాం..

– ఎంబి పల్లి గ్రామంలో పునః ప్రారంభించాలి

– ఎమ్మెల్యే పరిటాల సునీతకు విద్యార్థులు తల్లిదండ్రుల లేఖ



**అనంతపురం, జూన్ 12 మనంన్యూస్ :** మా గ్రామంలో బడి లేక పిల్లల్ని పనులకు పంపుతున్నాం.. మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 3, 4, 5 తరగతులను పునః ప్రారంభించాలని ఎంబీ పల్లి గ్రామస్తులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు లేఖ ద్వారా విన్నవించుకున్నారు. తమ గ్రామంలోని 3, 4, 5 తరగతులు గల పాఠశాలను ఆలమూరు పాఠశాలలో విలీనం చేశారు. తమ గ్రామానికి బస్సు, ఆటో రవాణా సౌకర్యం కూడా లేనందువల్ల పిల్లల్ని పాఠశాలలకు పంపించలేక పనులకు పంపే దుస్థితి దాపరించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక చొరవ తీసుకొని ఎంబీ పల్లిలో పాఠశాలను పునః ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**అనంతపురం, జూన్ 12 మనంన్యూస్** : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఛైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. గురువారం ఆదర్శనగర్‌లోని పుట్టినిల్లు ఆశ్రమం వద్ద దాదాపు 22 మంది చిన్నారులకు బ్యాగులతో పాటు చాక్లెట్లు, జ్యూస్ ప్యాకెట్ అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ట్రస్ట్ సభ్యులు నాయుడు, స్వాతి దంపతుల కుమార్తె చిరంజీవి చైత్ర పుట్టినరోజు సందర్భంగా ఎంపిక చేసుకున్న విద్యార్థులకు ఆరు రకాల విద్యా సామగ్రి అందించామన్నారు. పుట్టినరోజు నాడు విద్యార్థుల చదువుకు సహాయం చేయటం సంతోషంగా ఉందన్నారు. వీలున్న ప్రతి ఒక్కరు విద్యార్థులు చదువు కోసం సహాయం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు లలిత, భవిత తదితరులు పాల్గొన్నారు.



## సుపరిపాలనకు తొలి యేడాది

అభివృద్ధిలో తొలి అడుగు – వాడ వాడలా కుటుమి శ్రేణులు సంబరాలు



**హిందూపురం టౌన్ జూన్ 12 మనంన్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల దీవెనలతో ఆశీర్వాదాలతో అధికారం చేపట్టి నేటికి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం కూటమినేతలు సంబరాలు జరుపుకున్నారు. ఎన్టీఆర్ సర్కిల్లో బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ ప్రజల ఇచ్చిన అవకాశం పూర్తిగా సద్వినియోగం చేసుకొని హామీలను అమలు పరుస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా సూపరూపాలన కొనసాగిస్తూ హామీలు ఒక్కటొక్కటి నెరవేరుస్తూ రాష్ట్రానికి పరిశ్రమలు రప్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ ప్రజాభిమానం పొందుతున్న ప్రభుత్వానికి ఒక్క ఏడాది పూర్తి సంధర్భంగా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, బిజెపి ,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలోనే రైతులకు నాణ్యమైన వేరుశనగ కాయల పంపిణీ

– టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి

**గోరంట్ల జూన్ 12 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వ హయాంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమం జరుగుతోందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి తెలిపారు, ఈ సందర్భంగా ఖరీఫ్ సీజన్‌లో వర్షా ఆధారిత పంటగా రైతులు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా వేరుశెనగ అందులో భాగంగా గురువారం వ్యవసాయ శాఖ ఆద్వర్యం లో మండల వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 1603 క్వింటాల్ విత్తనం రాగ 1168 రైతులకుగాను 996 క్వింటాల్ విత్తనం రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు, సాగుచేసే రైతులందరికి వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం జరుగు తుందని మండల వ్యవసాయ అధికారి మునికృష్ణ తెలిపారు. ఈ కార్యక్ర ౕమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ,మాజీ మండల కన్వీనర్ సోమ శేఖర్,మాజీ సర్పంచ్



నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, ఉత్తమ రెడ్డి, గిరిధర్ గౌడ్, పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, సుబ్బారెడ్డి, నాగరాజు ,వేణు, భాస్కర్ రెడ్డి ,మాజీ జడ్పీటీసీ చందమూరి గోపాల్ రెడ్డి,లక్ష్మీ నరసు ,బిజెపి మం డల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సంతోష్ కుమార్, సురేష్,మహేంద్ర,అమానుల్లా, రఫీక్ , ఉస్మాన్ ఖాన్ చంద్ర, మనోహర్, మూర్తి,శ్రీనివాసులు మరియు కూటమి నాయకులు చేతులమీదుగా రైతులకు వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం మండల స్థాయిలో ప్రారంభించారు.

## జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ



**అనంతపురం క్రైమ్ జూన్ 12 మనంన్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీ సులు వారి పరిధుల్లో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. పరిమితికిమించిప్రయాణీకులనుఆటోలలోతరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని... సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించారు.



## కళాశాలలో ఇద్దరు విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు

– విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ నీలకంఠ రెడ్డి




**హిందూపురం జూన్ 12 (మనంన్యూస్):** హిందూపురం పట్టణంలోని సువర్ణ భారతీ జూనియర్ కళాశాల విద్యార్థుల్లో ఏకంగా ఇద్దరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించిన షైనింగ్ స్టార్స్ అవార్డులు దక్కడం సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ నీలకంఠ రెడ్డి పేర్కొన్నారు. షైనింగ్ స్టార్స్ అవార్డు సాధించిన ఎస్. చంద్రకళ, ఎస్, ముస్రత్ బానులకు గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నీలకంఠ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్‌లో ఈ గత విద్యాసంవత్సరంలో ప్రథమ, ద్వితీయ ఇంటర్ లో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ లో ఎంపిసి విభాగంలో నీహారిక, అవ చాల్యలు 987, చంద్రకళ 982, మైత్రి 974, సిఈసిలో నుస్రత్ బాను 953, ప్రథమ సంవత్సరం ఇంటర్‌లో ఎంపిసిలో అనూష 464, బైపిసిలో అక్షిత 435, ఎంఈసిలో రామ్ చరణ్ 472, సిఈసిలో చందన 487 మార్కులు సాధించారన్నారు. ఇందులో అందరికి రావాల్సి ఉందన్నారు. అయితే తమ కళాశాలలో ఇద్దరిని మాత్రమే ఎంపిక చేసి మెడల్ ఇవ్వడంతో పాటు ఒక్కో విద్యార్థినికి రూ.20 వేలు చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ చేతన్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షామీర్, హరి, శ్రీనాధ్, వరుణ్, రాము తదిత రులు పాల్గోన్నారు.

## కూటమి ప్రభుత్వ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు

– చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం – అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య

**గార్లదిన్నె జూన్ 12 మనంన్యూస్** : చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని ఆవుల కృష్ణయ్య పేర్కొన్నారు. సింగనమల నియోజకవర్గం శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ ముంటి మడుగు కేశవరెడ్డి సూచనల మేరకు టిడిపి మండల కన్వీనర్ పాండు ఆధ్వర్యంలో ఏడాది పాలనపూర్తిఅయినసందర్భంగాముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు చిత్రపటనీకి పాలాభిషేకం చేసిన గార్లదిన్నె మండల టిడిపి నాయకులు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ అరాచకాలు, దౌర్జన్యాలకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వాన్ని ఇదే రోజున నెలకొల్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా, వినూత్న ఆలోచనలు, నూతన పరిశ్రమలు, పెట్టుబడులతో నవ్యంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో పరుగులు తీయిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి , కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గాండ్ల విశాలాక్షి, గుర్రం ఆదినారాయణ, కాలువ ఛైర్మన్ శేఖర్, గుత్తా బాలకృష్ణ, రామచంద్ర, రామకృష్ణ, సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, చిదంబరప్ప, ఎల్ఐసి ఆదినారాయణ తెలుగు యువత శ్రీనాథ్ నాయుడు, మాజీ కన్వీనర్ జయరాం, క్లస్టర్ శ్రీనివాసులు, తిరుమలేసు, గుత్తా హరి, పుల్లన్న, నాగభూషణం,కృష్ణం నాయుడు,బుల్లె ఈశ్వరయ్య, కొర్రపాటి శ్రీను, రామాంజనేయులు, అశోక్ , నెట్టికంటి, శివ, సురేస్,బూత్ కన్వీనర్, భాస్కర్, సూరి, రాము,దేవా, జహంగీర్, కూటమినేతలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా జూటూరు మారుతి జన్మదిన వేడుకలు



**అనంతపురం జూన్ 12 మనంన్యూస్** : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం నగర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జూటూరు మారుతి జన్మదిన వేడుకలు బుధవారంఅనంతపురం ఇందిరానగర్‌లో ఉన్నఆయనస్వగృహంలో జరుపుకున్నారు. కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. నగరంలో విశేష పరిచయాలు మిత్రులు, బంధువులు ఉండి మంచి వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్న జూటూరు మారుతి అత్యంత నిరాహాడంబరంగా కుటుంబ సభ్యుల మధ్య జన్మదిన జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## ఎన్డిఎ కూటమి ప్రభుత్వ సంవత్సరపాలన పట్ల విజయోత్సవం

- మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ



**మడకశిర,జూన్ 12,మనంన్యూస్:** ఏపీలో ఎన్డిఎ ప్రభుత్వ పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి నాయకులు ఘనంగా విజయోత్సవంను గురువారం నిర్వహించినట్లు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి కూటమి శ్రేణులతో కలసి మడకశిర పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహంనకు పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగు దేశం, జనసేన, బిజెపి, కూటమి ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబునాయుడు విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. మడకశిర పట్టణంలో పండుగా వాతావరణంలో సంవత్సర పూర్తి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మాట్లా డుతూ ఎన్నికల్లో కూటమి పార్టీలు ఇచ్చిన హామిలను అమలు చేసే దిశగా సిఎం చంద్రబాబు,డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు నిరంతరం పాటు పడుతున్న విషయం తెల్సిందే నన్నారు. ఈకార్యక్రమంలో మడకశిర మండలం లోని కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ

సర్వే పల్లి రాధా కృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ



**గార్లదిన్నె జూన్ 11 మనంన్యూస్ :** మండల కేంద్రంలోనిస్థానిక ఆదర్శ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పేరుతో కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు ఉపయోగపడే బుక్స్,పాఠ్యపుస్తకాలు,బూట్లునాణ్యమైనదుస్తులుపంపిణీ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు ఉపయోగపడే డిక్షనరీస్ ఖరీదైన నోట్ బుక్స్ ప్రభుత్వం అందజేయడం ఎంతో సంతోషదాయకమని స్థానిక నాయకులు కొనియాడారు. విద్యార్థులు వీటిని ఉపయోగించుకుని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేశారు. ఆదర్శ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులకు షైనింగ్‌స్టార్అవార్డ్సరావడంఎంతో గొప్పవిషయమని మండల విద్యాధికారులు తారా చంద్రా నాయక్, వెంకటరమణ నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు కన్వీనర్‌పాండు,ప్రధానకార్యదర్శిశ్రీనివాసులు,బాలకృష్ణ,గుత్తా హరి,వెంకట్రాముడు పాఠశాల కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా వేడుక

**చెన్నేకొత్తపల్లి జూన్ 12 మనంన్యూస్ :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ, టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా కూటమి నాయకులు ప్రజా పాలనకు నాంది పలికిన శుభదినం సందర్భంగా మరియు మండల నాయకులు చెన్నేకొత్తపల్లి పంచాయతీ అధ్యక్షులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, వివిధ అనుబంధ కమిటీల నాయకులు, తెలుగు మహిళలు, టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా డిఎచ్‌పిఎస్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధార్థ గౌతమ బుద్ధ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

- ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కరి కెర సుధాకర్



**మడకశిర,జూన్ 12,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో డిఎచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు ఆధ్వర్యంలో శ్రీ సిద్ధార్థ గౌతమ బుద్ధ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. మడకశిర పట్టణంలోని డిఎచ్‌పిఎస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర మాజీ శాసన సభ్యులు కే. సుధాకర్ పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఅర్ అంబేడ్కర్ వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడి నుంచి డిఎచ్‌పిఎస్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మను ధర్మంలో సదులకు అతి శూద్రులకు విద్యను నిషేధిస్తే నేడు డాక్టర్ బి అర్ అంబేడ్కర్ పోరాడి సాధించి పెట్టిన భారత రాజ్యాంగం ద్వారా విద్యను హక్కుగా పొంది రాజ్యాంగ పలాలను అనుభవిస్తున్న ప్రతి ఒక్కరికీ అంబేడ్కర్ శాశ్వతంగా గుర్తుండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు గల్లి నుండి డిల్లి దాక అదే శూద్రులు అతి శూద్రులు పంచాయితి సర్పంచ్ నుండి ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంఎల్ఏ, ఎంపీ, మంత్రులు, ముఖ్య మంత్రులు, 7గురు ప్రధానులు,ప్రధాన న్యాయ మూర్తులు,ఆఖరికి దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి కాగలిగారంటే ఆ క్రెడిట్ మొత్తం అంబేడ్కర్ కే దక్కుతుందన్నారు. డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు మాట్లాడుతూ నాడు తడిత పీడిత కులాల్లో నుంచి కులవృత్తులు సంబంధించిన వాళ్ళే పుడుతుంటే నేడు అదే సామాజిక వర్గం నుంచి ఐఏఎస్,ఐపీఎస్,డాక్టర్, యాక్టర్ ఇంజినీర్,జడ్జ్, ప్రొఫెసర్,లు పాటు పడుతున్నారని, అది భారత రాజ్యాంగ ద్వారానే సాధ్యం అయ్యిందన్నారు, ఎంఎస్ రఘునాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదువుకుని మంచి మంచి అవకాశాలు పొంది పూలే అంబేడ్కర్ కన్న కళలను సాకారం చేయాలన్నారు. ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీల తల రాత మార్చింది భారత రాజ్యాంగమేనన్నారు. కార్యక్రమంలో ఐదుమండలాలపరిధిలోనిఉత్తమ ప్రతిభ కనబరిచిన 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఎస్సీ,ఎస్టీ, విద్యార్థినీ విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే చేతులు మీదుగా శ్రీ సిద్ధార్థ గౌతమ బుద్ధ ప్రతిభ పురస్కారాలు తో పాటు మెమోంటో లను అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల వారి తల్లి దండ్రులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాబు సీనియర్ పాత్రికేయులు కె.సిద్దేశ్ కుమార్, తిమ్మప్ప,డి ఎచ్ పి ఎస్ నాయకులు ఎం శ్రీనివాస్ టీ అర్ అంజి,కాంతరాజు, ఎంఆర్‌పిఎస్ నాయకుడు ఎన్ అంజి,జూనియర్ పాత్రికేయుడు శివ,జనసేనా నాయకుడు పవన్,తదితరులు పాల్గొన్నారు.



## పంచాయితీలో ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- నూతనా ఈఓ, అశ్వర్త నాయుడు - సిబ్బంది వీధుల్లో నిర్లక్ష్యం వహించినా,ప్రజలు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే సహించం

**పామిడి జూన్ 12 మనంన్యూస్ :** స్థానిక పంచాయితీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన అశ్వర్థ నాయుడు సచువాలయాల అధికారులు అలాగే సిబ్బంది అందరితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు,పత్రికా సమావేశంలో మాట్లాడుతూ పంచాయితీ పరిధిలోని ప్రజలకు సిబ్బంది అందరు అందుబాటులో ఉండాలని అభివృద్ధి పరిశుభ్రతే మన ధ్యేయంగా ప పనిచేయాలని సిబ్బందిని కోరారు. అలాగే సిబ్బంది వీధుల్లో నిర్లక్ష్యం వహించినా,ప్రజలు ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే సహించం, ఎవ్వరైనా ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసిన అలాగే నీటి సమస్యలు సానిటైజేషన్ సమస్యలు తలెత్తకుండా చూదాలని అలాగే మా సిబ్బంది వల్ల ఏదైనా ప్రజలకు సమస్యలు తలెత్తితే వారిని విధుల నుండి తొలగించేకి కూడా వెనుకాడని ఆయన అందరికి సూచించారు.



## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ : ప్రిన్సిపాల్ జాఫర్



**అగళి,జూన్ 12 మనంన్యూస్:** మండల కేంద్రం లోని ఏపీ ఆదర్శ పాఠశాలలో గురువారం ప్రిన్సిపల్ జాఫర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థుల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా మాజీ సర్పంచ్ రవి కుమార్, స్థానిక ఎంపీటీసీ రంగమ్మ తనయుడు నాగోజి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జాఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు ఉచిత కిట్లను పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పాఠశాలలు పునః ప్రారంభిస్తున్న సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్ లో విద్యార్థులకు బ్యాగులు, బూట్లు, బెల్టు,యూనిఫామ్‌క్లాత్,రాతపుస్తకాలు, పాఠ్యపుస్తకాలుఅందిస్తుంది. పేదలవిద్యార్థులకొరకు నాణ్యమైనవిద్యనుఅందించాలనేసంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలు కోట్లు వెచ్చించి ఖర్చు చేస్తోంది. కావున ప్రతి విద్యార్థి ప్రభుత్వం ఆశలను ఆశయాలకు అనుగుణంగా నెరవేర్చే దిశగా మంచి విద్యను ఆర్జించి ఉత్తమ ప్రతిభ కనబరచి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు గురువులకుప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జాఫర్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, పాఠశాల కమిటీ మెంబర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లిలో రైతులకు రాయితీ వేరుశనగ విత్తన పంపిణీ

- సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్లను పంపిణీ చేసిన గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి జూన్ 12 మనం న్యూస్:** స్థానిక మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల నందు విద్యార్థులం దరికీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రకిట్లనుగుమ్మనూరు ఈశ్వర్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే దేవరపల్లి గ్రామంలో రైతులకు రాయితీ వేరుశనగ విత్తన పంపిణీ చేశారు,ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఒక్కొక్క పథకాన్ని అమలులో భాగంగా విద్యార్థుల భవిష్యత్ తీర్చి దిద్దే కార్యక్రమం లో జూన్ 12 పాఠశాల పునః ప్రారంభం అయిన మొదటి రోజున విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ దుస్తులు పంపిణీ చేశారు , అలాగే కూటమి ప్రభుత్వం వచ్చి గుంతకల్ నియోజక వర్గం ఎంఎల్ఏ గా గుమ్మనూరుజయరాం ప్రమాణ స్వీకారం చేసి దిగ్విజయ పాలన చేసి సంవత్సర కాలం అయినందున ఎన్టీఆర్ విగ్రహం ముందు కేకులు కోసి సంబరాలు జరుపుకున్నారు,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ మన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రమాణస్వీకారం చేసిన రోజు కాబట్టి మన నియోజక వర్గానికి పండగ రోజు అని అన్నారు,అలాగే ఇదే రోజున మన ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌లో భాగంగా ఈరోజు తల్లికి వందనం పథకం కూడా అమలు చేయదానికి శ్రీకారం చుట్టారు, వైఎస్ఆర్ ప్రభుత్వం ఇంట్లో ఒకరికి మాత్రమే అమ్మఒడి ఇస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇంట్లోఎంతమందిచదివేపిల్లలుఉంటే అంతమందికి ఇస్తున్నారు అని తెలిపారు, ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ మండలం కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం



**హిందూపురం జూన్ 12 (మనంన్యూస్)** : శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక మునిసిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఎస్.సడ్లపల్లిలో గల యన్టీఆర్ కాలనీలో అంగన్వాడి కేంద్రంలో గురువారం 13 వ వార్డు కౌన్సిలర్ సునీతవెంకటే శ్వరరెడ్డి, సిడిపిఓ వరలక్ష్మీ ఆదేశాల మేరకు సూపర్వైజర్లు శాంతి , అనిత చేతుల మీదుగా చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పురోహితులచే గణపతి సరస్వతి పూజ జరిపించి చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. అక్షరాభ్యాస కార్యక్రమమునకు పిల్లల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అక్షరదీపం వెలిగించు అజ్ఞానాన్ని తొలగించు అనే నినాదం చిన్నారుల చేత పలికించారు. పిల్లలను ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య వుందని పిల్లలను ప్రభుత్వ బడులలోనే చేర్పించమని తల్లిదండ్రులకు విద్య పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కె.లక్ష్మిదేవి.శైలజా,యం.లక్ష్మీదేవి, అరుణ, మంజుల, ఖాసింబీ, లక్ష్మి, నిర్మల ,పద్మ అంగన్వాడీ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## అహమ్మద్ బాద్ విమాన ప్రమాదం ఎంతో బాధాకరం

– కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి



**మడకశిర,జూన్ 12,మనంన్యూస్:** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం గురించి తెలుసుకుని తాను తీవ్రంగా కలత చెందానని, విషాదానికి లోనయ్యానని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తెలిపారు. ఆ భయానక దృశ్యాలు నిజంగా హృదయాన్ని కలచి వేస్తున్నాయన్నారు. ఊహించలేని ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికులు,పైలట్,సిబ్బందివారిపవిత్రమైనఆత్మలకుశాంతి ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థించి కోరుకున్నారు.బాధిత కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తూ ప్రార్థనలు.కఠిన ఈ సమయంలో వారుధైర్యంగాఉండాలని,బలాన్ని,మద్దతునుపొందాలని కోరుకుం టున్నానన్నారు.

## ఘనంగా టిడిపి యువనాయకుడు శివకుమార్ జన్మదిన వేడుకలు

**అమరాపురం,జూన్ 12,మనంన్యూస్:** అమరాపురం మండలం మాజీ జడ్పీటీసీ కె.నరసింహమూర్తి తనయుడు తెలుగుదేశంపార్టీ యువ నాయకుడు శివకుమార్(కెఎన్ఎం) జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.అమరాపురం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద శ్రీ సాయి పెట్రోల్ బంక్ ఆవరణంలో టిడిపి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన కేక్ ను తండ్రి,కొడుకులు కలిసి కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.యువనాయకుడు శివకుమార్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు శాలువా కప్పి, పూలమాలలువేసి ఘనంగా సన్మా నించారు.హృదయ పూర్వక హార్థిక జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు.ఆయురారోగ్యాలతో, సుఖసం తోషములతో నిండునూరేళ్లు ఆనందంగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీమండల కన్వీనర్ శివరుద్రప్ప, ప్రస్తుత కన్వీనర్ గణేష్,నాయకులు,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆరోగ్యం కోసం యోగాను అలవరచుకోవాలి

– డియంఅండ్‌హెచ్ఓ డా.ఈబి. దేవి



**అనంతపురం జూన్ 12 మనంన్యూస్ ప్రతినిధి :** ఆరోగ్యం కోసం యోగాను అలవరచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్. ఈ.బి. దేవి పిలుపునిచ్చారు.అనంతపురం14వ బెటాలియన్ ప్రాంగణం జంతులూరులో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14 వ బెటాలియన్ కమాండెంట్ ప్రభుకుమార్, డి.యం. అండ్. హెచ్.ఓ .డా.ఈబి. దేవి,అడిషనల్ కమెండెంట్ కేశవరెడ్డి, డి.యస్.పిలు ప్రసాదరెడ్డి, వెంకట శివారెడ్డి, మహబూబ్ బాషా, ఇన్స్పెక్టర్ నాగేంద్ర, బెటాలియన్ వైద్య అధికారి డా.ఆదిశేషు, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్ , యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, పతంజలి రవికుమార్, గోవిందరెడ్డి,శర్మ, బెటాలియన్ సిబ్బంది పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డి.యం. అండ్ హెచ్. ఓ. ఈబి.దేవి మాట్లాడుతు అందరూ యోగాంధ్ర కార్యక్రమములో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకర మన్నారు. సమాజంలో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి నిత్య జీవితంలో యోగ ఒక భాగం చేయనున్నార న్నారు. ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మన మందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. కనుక అందరూ యోగాను సాధన చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు జిల్లాలో యోగ కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్,14 వ బెటాలియన్ కమాండెంటు ప్రభుకుమార్, తదితర అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.



## అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో పాఠశాలలోనే చిన్నారులకు అక్షరాభ్యాసం



**పామిడి జూన్ 12 మనం న్యూస్ :** పట్టణంలోని అంగన్వాడి పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్య ప్రారంభానికి మొదటి అడుగే ఈ అక్షరాభ్యాసం ఈ పవిత్రమైన కార్యక్రమనికి తల్లిదండ్రులు, పాల్గొన్నారు.ఈ కార్యక్రమం శ్రీ గణేశుని పూజతో ప్రారంభమై అనంతరం దీపప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చిన్నారులు తమ తల్లిదండ్రుల సహకారంతో బియ్యంలో "ఓం నమః శివాయ" అనే మంత్రాన్ని రాసి విద్యారంభం చేశారు. ఉపాధ్యాయులు పిల్లలకు తొలి అక్షరాలను అందిస్తూ సరస్వతి దేవికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త ప్రేమ కుమారి, శోభారాణి,సుశీల మాట్లాడుతూ "విద్య మన జీవితంలో వెలుగు. పిల్లలు చిన్న ప్పటినుంచి అక్షరాల ప్రపంచాన్ని ఆవిష్కరించాలి" అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడికి పంపించాలని, వారి అభ్యాసాన్ని ప్రోత్సహించాలని సూచించారు. చిన్నారులు తెలివిగా, ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్న తీరు అందరినీ ఆకట్టుకుంది. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.



## చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య



**ధర్మవరం జూన్ 12 మనం న్యూస్ :** ధర్మవరం చెరువులో దూకి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. పట్టణ శివార్లలోని గూడ్స్ షెడ్ కొట్టాలకు చెందిన మల్లికార్జున భార్య ఈశ్వరమ్మ (45)ధర్మవరం చెరువు ఒకటవ మరువ వద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్న ఈశ్వరమ్మ కు భర్తతో పాటు ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈశ్వరమ్మ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.పట్టణ పోలీసులు శవాన్ని వెలికి తీయించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షాక్ తో మహిళ మృతి



**రామగిరి జూన్ 12 మనం న్యూస్ :** రామగిరి మండలం పేరూరు గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి(54)అనే వితంతు మహిళ గురువారం తన ఇంటి ఆవరణం లోని సంపు గుంతలోని నీటిని మిద్దెపై ఉన్న ట్యాంకులోకి ఎక్కించడం కోసం మోటార్ ఆన్ చేయబోగా విద్యుత్ ప్రమాదం సంభవిం చింది.మోటార్ స్విచ్ ను తాకగానే ఆమె షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు ఆదిలక్ష్మికి ఓ కుమారుడు ఉన్నాడు. భర్త మృతి చెం దడంతో ఆమె కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తోంది. రామగిరి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# చదువుకున్న బడికి... పూర్వపు విద్యార్థి సాయం

– బాలికల హైస్కూల్‌లో సొంత డబ్బుతో వంటగదిని నిర్మించిన పారిశ్రామికవేత్త సోమశేఖర్ శర్మ



**గోరంట్ల, జూన్ 12,మనంన్యూస్:** గోరంట్ల మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన శివరాం ఫౌండేషన్ చైర్మన్, పారిశ్రామికవేత్త సోమశేఖర్ శర్మ 1975, 76 సంవత్సరంలో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించిన గోరంట్ల పట్టణంలోని బాలికల హై స్కూల్ కు తన వంతు బాధ్యతగా అసౌకర్యంగా ఉన్న వంటగదిని ఆధునీకరణకు అయ్యే ఖర్చును సొంత నిధులతో నిర్మించారు, అలాగే విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆక్వా మినరల్ వాటర్ ప్లాంట్ కు ఒక షెడ్డు ఏర్పాటు చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. పనులు పూర్తయిన సందర్భంగా గురువారం స్థానిక హైస్కూల్ ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలుమాలతి,గతప్రధానోపాధ్యాయురాలు మాధవి లత ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు మండల ఎంపీడీవో నరేంద్ర కుమార్ మండల విద్యాశాఖ అధికారి గోపాల్ ముఖ్యఅతిథులుగాహాజరయ్యారు.ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలుమాట్లాడుతూఎప్పుడో 50 సంవత్సరాల క్రితం చదువుకున్న పాఠశాలకు నేడు చేయూతనిస్తూ సొంత డబ్బు ఖర్చు చేసి విద్యార్థుల సౌకర్యం మౌలిక సదుపాయాలు కల్పించిన సోమశేఖర్ శర్మ ను కొనియాడారు. అనంతరం పూలమాలలు శాలువాలతో ఘనంగా పాఠశాల హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు ముఖ్య అతిథులు సన్మానించారు. ఈ నేపథ్యంలో బెంగళూరు కు చెందిన ఓ ప్రముఖ సమాజ సేవకులకు సోమశేఖర శర్మ చొరవతో హైస్కూల్లోని 650 మంది విద్యా ర్థులకు భోజన ప్లేట్ల సెట్ లను అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో నిషా డిజైన్స్ హెచ్ ఆర్ విజయ్ కుమార్,సుబ్రమణ్యం తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌డిఏయే కృషితో... సేవలో శ్రేష్టత.. విద్యలో వికాసం...

– విద్యామిత్ర పథకం కింద విద్యార్థులకు ఉచిత కిట్లు పంపిణీ చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం జూన్ 12 మనంన్యూస్** : సేవలో శ్రేష్టత – విద్యలో వికాసం కోసం తమ ఎన్.డి.యే కూటమి ప్రభుత్వం కృషి స్పష్టంగా కనిపిస్తోందని నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు పేర్కొన్నారు.ధర్మవరం పట్టణంలోని కొత్తపేట ప్రభుత్వ బాలికొన్నత పాఠశాలలో గురువారం పాఠశాల పునఃప్రారంభ వేడుకలు ఉత్సాహ భరితంగా జరిగాయి.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద విద్యార్థులకు విద్యా సంబంధిత సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు.పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు కిట్లను అందజేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టి, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాసౌకర్యాలను అందిస్తోందన్నారు. ఇది విద్యా రంగాన్ని నూతన దిశగా తీసుకెళ్తుందన్నారు. ఈ పథకం కింద విద్యార్థులకు యూనిఫామ్ లు, స్కూల్ బ్యాగులు, బూట్లు, సాక్స్‌లు, బెల్ట్, టై, నోట్‌బుక్కులు, డిక్షనరీలు,అదనంగా, మధ్యాహ్నభోజన పథకం కింద ఇకపై విద్యార్థులకు సన్నబియ్యంతో తయారైన భోజనం అందించనున్నారు. ప్రారంభ దశలోనే విద్యార్థులకు సన్నబియ్యం పంపిణీ చేయడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. అలాగే హరీష్ బాబు విద్యా మిత్ర పథకాన్ని కొనియాడుతూ, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా తీసుకుంటున్న ఈ చర్యల్ని ప్రశంసించారు. పాఠశాల ప్రారంభాన్ని ఈ విధంగా ప్రత్యేకంగా నిర్వహించడం ద్వారా, విద్యార్థుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వ వైపు నుండి గల నిబద్ధత స్పష్టం అవుతుందన్నారు. సేవలోనే శ్రేష్టత %-% విద్యలోనే వికాసం అనే విధానంతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలపరిచి, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని హరీష్ బాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్వరి దేవి, ఎంఈఓ2 గోపాల్ నాయక్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, కోటిరెడ్డి రాజా రెడ్డి, బిల్లే శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వి అగ్రహారం అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



**అమరాపురం, జూన్ 12,మనంన్యూస్:** అమరాపురం మండలం,పంచాయతీ కేంద్రమైన వి.అగ్రహారం అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తలు ఆధ్వర్యంలో అక్షరఅభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గురువారం నిర్వహించిన అక్షర అభ్యాసంలో భాగంగా పిల్లలకు అక్షర అభ్యాసం నిర్వహించారు.ప్రవేట్ పాఠశాల విద్య వద్దు, అంగన్వాడీ విద్య ముద్దు అంటూ గ్రామంలో అంగన్వాడీ పిల్లలు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడీ కార్యకర్త అనసూయమ్మ మాట్లాడుతూ వేసవి సెలవులు ముగిసి,జూన్ 12న గురువారం పాఠశాలలు పునః ప్రారంభించడం జరిగిందన్నారు.దీనిలో భాగంగానే అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షర అభ్యాసం కార్యక్రమం ప్రారంభించడం జరిగింద న్నారు.ప్రవేట్ పాఠశాలలు,కాన్వెంట్ లకు దీటుగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు నర్సరీ విద్యనుంచి ప్రారంభించిన విషయం తెల్పిందేనన్నారు.కావున పిల్లల తల్లితండ్రులు తమపిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించే%శే%దుకు తమవంతు బాధ్యతగా కృషి చేయాల్సిందిఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లల తల్లీ తండ్రులు, పిల్లలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# వర్షపునీరు గొల్ల హట్టీలోకి ప్రవహిస్తున్నాయంటూ ఆందోళన



**అమరాపురం,జూన్ 12,మనం న్యూస్:** మండలకేంద్రమైన అమరాపురం పట్టణంలోని దక్షిణ గొల్లహట్టీలోకిపట్టణంలోని లోని కెనరా బ్యాంకు ముందున్న మురుగు కాలువ గుండా వచ్చే వర్షపు నీరు దక్షిణ గొల్ల హట్టి వీధిలోకి వస్తున్నాయనిఆకాలనీవాసులు గురువారం ఆందోళనకు దిగారు. గతంలో ఈ మురుగు కాలువ నీళ్లు గ్రామం మధ్యలో ఉన్న చెరువు కాలువ ద్వారా వెళ్లేవని, ప్రస్తుతం చెరువు కాలువను కొంతమంది వారి స్వార్థంకోసం పూడ్చి వేయడంతో ఆ నీళ్లు బ్యాంక్ ప్రక్కనే ఉన్న పాడు పడిన బావిలోకి మళ్లించారు.అయినను ప్రస్తుతం ఆ బావిని యజమానులు పూడ్చివేయడంతో మురుగునీరు వెళ్లేందుకు ఇబ్బందిగా మారడంతో గొల్ల హట్టి వాసులుఆందోళనకుదిగడంతోసమాచారం తెలుసుకున్న అమరాపురం సర్పంచ్ వాగేష్, డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్ లు వచ్చి మురుగు నీరు వెళ్లే పరిసరప్రాంతంను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల హట్టిలోకి వర్షపు నీరు



వెళ్లకుండా రెండు మూడు రోజుల్లో కాలువను శుభ్రం చేయించి మరుగు నీళ్లు బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటామని వారు హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామాంజనేయులు, దక్షిణ గొల్లహట్టి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కదిరేపల్లి అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**మడకశిర,జూన్ 12,మనంన్యూస్:** మడకశిర మండలం,పంచాయతీ కేంద్రమైన కదిరేపల్లి అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త శ్రీదేవి ఆధ్వర్యంలో అక్షరఅభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గురువారం నిర్వహించిన అక్షరఅభ్యాసం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కదిరేపల్లి గ్రామ మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చన్నకేశవులు, ఉపాధ్యాయులు,జిల్లాపరిషత్ పాఠశాల అధ్యాపక బృందం హాజరయ్యారు. వారు పిల్లలకు అక్షర అభ్యాసం నిర్వహి చారు.ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడీ కార్యకర్త శ్రీదేవి మాట్లాడుతూ వేసవి సెలవులు ముగిసి,జూన్ 12న గురువారం పాఠశాలలు పునః ప్రారంభించడం జరిగిందన్నారు.దీనిలో భాగంగానే అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షర అభ్యాసం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రవేట్ పాఠశాలలు,కాన్వెంట్ లకు దీటుగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు నర్సరీ విద్యనుంచి ప్రారంభించిన విషయం తెల్పిందేనన్నారు.కావున పిల్లల తల్లితండ్రులు తమపిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించేందుకు తమవంతు బాధ్యతగా కృషిచేయా ల్సిందిగా శ్రీదేవి కోరారు.ఈ కార్యక్రమంలో కదిరేపల్లి ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులురవిశంకర్ రావు,రఘురామ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మారుతిప్రసాద్, శ్యాంసుందర్, రమేష్,నాగార్జున,రాజ్ గోపాల్,హరి ప్రసాద్, తదితరులు,అంగన్వాడీ పిల్లల తల్లీ తండ్రులు,పిల్లలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# కొత్తపేట గ్రామంలో స్కూల్ విద్యార్థులకు మిత్ర కిట్లు పంపిణీ కార్యక్రమం



**గుత్తి రూరల్ జూన్ 12 ( మనంన్యూస్):** మండల పరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీ నందు గురువారం స్కూలు ఓపెనింగ్ సందర్భంగా విద్యాశాఖ మంత్రి శనారా లోకేష్ పిలుపుమేరకు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాలు మేరకు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ వారి ఆధ్వర్యంలో ఈరోజు గుత్తి మండలం కొత్తపేట గ్రామం నందు స్కూలు రీఓపెన్ సందర్భంగా విద్యార్థులకు మిత్ర కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది కొత్తపేట గ్రామ తెలుగుదేశం నాయకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన బాధాకరం..



**ధర్మవరం జూన్ 12 మనంన్యూస్** : అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలిచి వేసిందని ధర్మవరం టి.డి.పి ఇంచార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రమాద ఘటనలో గాయపడిన వారు త్వరితగతిన కోలుకోవాలని శ్రీరామ్ ఆకాంక్షించారు. ప్రమాద ఘటనలో మృతి చెందిన వారికి తీవ్రసంతాపం తెలిపారు. గురువారం సాయంత్రం పట్టణ తెలుగుదేశం కార్యాలయంలో దేశం నాయకులతో కలసి పరిటాల శ్రీరామ్ మృతుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు శ్రీరామ్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో దేశం నాయకులు కమతం కాటమయ్య, పరిసే సుధాకర్, ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నీలకంఠాపురంలో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి 3వ వార్షికోత్సవం



**మడకశిర,జూన్ 12,మనంన్యూస్:** మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి స్వగ్రామమైన నీలకంఠాపురంలోని ఎల్ వి ప్రసాద్ కంటి అస్పత్రి 3వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నీలకంఠాపురం గ్రామంలో గురువారం ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి 3వవార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అస్పత్రి పరిపాలన అధికారి రఫిక్ మాట్లాడుతూ కంటికి సంబంధించిన అన్ని శస్త్ర చికిత్సలు ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇక్కడ మూడు సంవత్సరాల్లో 13వేల మందికి పైగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.తాము అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఆసుపత్రి అభివృద్ధికిఅస్పత్రియాజమాన్యంతీసుకుంటున్న చర్యలు గురించి ఆయన స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్ర మంలో ఆసుపత్రి సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం చాలా విషాదాకరం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**గార్లదిన్నె జూన్ 12 మనం న్యూస్** : అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం పై శింగనమల నియోజకవర్గము ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, ఈ ఘటన మాటలకందని విషాదమని, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఇన్నోవేషన్ సెంటర్‌లో ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 12 మనంన్యూస్ :** రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేసి సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించే అవకాశం ఉందని, జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బిఎస్ఈవి.రాజగోపాల్,జిల్లాస్కిల్‌డెవలప్మెంట్అధికారి ప్రతాపరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస యాదవ్, ఏడి రాజశేఖర్ రెడ్డి, ఆర్.అండ్.బి డిఈ బాల కాటమయ్య, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వ ఏడాది పాలనపై తెదేపా నాయకుల విజయోత్సవ సంబరాలు



**ధర్మవరం జూన్ 12 మనంన్యూస్** : ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా గురువారం ధర్మవరంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీనగర్ లో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన ముగిసినేటికిఏడాదిపూర్తిఅయినందున,చంద్రబాబునాయకత్వంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోసుపరిపాలన-స్వర్ణాంధ్రలక్ష్యంగారాష్ట్రంముందుకు వెళుతోందన్నారు.అదేవిధంగాఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తూ.చతప్పకుండాఅమలుఅవుతున్నాయన్నారు. పెన్షన్ల పెంపు,అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ,ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, నేడు తల్లికి వందనం, ఆగస్టులో మహిళలకుఉచితబస్సుప్రయాణంతోదాదాపు90 శాతం సూపర్ సిక్స్ హామీలు అన్నింటినితమఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిందని దేశం నేతలు పేర్కొన్నారు. రాబోవు నాలుగేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని, కేంద్రంలో ప్రధాని మోదీ సహకారం, రాష్ట్రంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ ల జోడీలతోరాష్ట్రంఅభివృద్ధి పథంలో ముందుకు వెళ్లగలదని తెదేపా నాయకులు ఆకాంక్షించారు.వందలాదిమంది టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

### - బాగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలి

### - విద్యా కమిటీ చైర్మన్ బోయ రుద్రయ్య

**బెలుగుప్ప జూన్ 12 మనం న్యూస్** : బెలుగుప్ప మండల కేంద్రంలో ఉన్న ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసినట్లు విద్యా కమిటీ చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తుందని విద్యార్థులు కూడా బాగా చదివి ఉన్నత పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వానికి అదేవిధంగా బెలుగుప్ప మండల కేంద్రానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ జిల్లా కన్వీనర్ బి. మల్లికార్జున జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య లకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.



# కూటమి ప్రభుత్వం యాడాది పూర్తి అయిన సందర్బంగా సంబరాలు

### భారీ ఎత్తుల కూటమి నేతలు పాల్గొని కేక్ కటింగ్ నిర్వహణ - భారీ ఎత్తున కార్యక్రమానికి హాజరైన కూటమి నాయకులు, కార్యకర్తలు





**తనకళ్ళు,జూన్ 12 (మనంన్యూస్):** నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ సూచనల మేరకు తనకళ్ళులో మండల కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి,కుక్కంటి క్రాస్‌లో ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ సోంపాళ్యము నాగ భూషణ ఆధ్వర్యంలో గురువారం మహాకోటమి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తనకల్లు మరియు కొక్కంటి క్రాస్ నందు బాణాసంచాలు పేలుస్తూ కేక్ కటింగ్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం సైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు మహాకూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజు ప్రజలందరూ కూడా సంబరాలు చేసుకుంటున్నారు అని,మన రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి, ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ప్రజలకు ఏవైతే హామీలు ఇచ్చారో హామీలు ప్రకారం నాలుగు వేల రూపాయలు పెన్షన్,రైతుకు సబ్సిడీ డ్రిప్పులు, నిరుద్యోగ యువతకు డీఎస్సీ, సంవత్సరానికి మూడు సిలిండర్లు, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే ప్రతి ఒక్కరికి కూడా 15000 రూపాయలు, చొప్పున ఈరోజు అకౌంట్లో వేస్తున్న ఉమ్మడి ప్రభుత్వం ఇల్లు కట్టుకోవడానికి ఫ్రీ ఇసక విధానము ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మహాకూటమి ప్రభుత్వం నిలబడింది జరగబోయే కాలానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించే నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 2019 నుంచి 2024 వరకు వైసిపి ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కాపులకు సబ్సిడీ రుణాలు వైసిపి నాయకులు జోబులు నింపుకున్నారు అని మహాకోటమి ప్రభుత్వ ఏర్పాటు చేసిన వెంటనే బీసీ ఎస్సీ ఎస్టీ బైనార్టీ కాపు సోదరులకు సబ్సిడీ రుణాలు అందిస్తున్న ఘనత మహాకూటమి ప్రభుత్వం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి, మండల మాజీ కన్వీనర్ బీగం శంకర నాయుడు, సీనియర్ నాయకుడు బడా రాజారెడ్డి, మండల మాజీ సర్పంచ్ గోవిందు, హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం, జనసేన మండల కన్వీనర్ కేవీ రమణ, సీనియర్ నాయకులు మల్లెపూల రవి, బీజేపీ నాయకులు సురేష్, నరేష్,శ్రీధర్ రెడ్డి వేణుగోపాల్, రెడ్డిపిరా, చిన్నప్ప, చిన్నకృష్ణ, ఓబులేసు, పక్కిర్ సాబ్, దస్తగిరి, బాలప్ప, యూనిట్ ఇన్చార్జి వెంకటరమణ,సి జి ప్రాజెక్ట్ చైర్మన్‌రామ్మోహన్, బీసీ కన్వీనర్ కోరే మహేష్,ఫీల్డ్ అసిస్టెంట్లు పులి మహేష్, వేణుగోపాల్,చిన్న కృష్ణ జిల్లా రవి పూజారి కిష్టన్న, పీజీ కిష్టప్ప,గజేంద్ర నాయక్, మహబూబ్ బాషా శ్రీనివాస్ నాయక్ ప్రసాద్ మెడికల్ స్టోర్ షబ్బీర్,గుజిరి మస్తాన్, ఆంజనేయ రెడ్డి, బంగారు పల్లి అంజి వెంకటేష్ జమ్ము రామచంద్ర, పూల రమేష్, గొందిపల్లి ఆదినారాయణ చంద్ర,గంగులప్ప, నరసింహులు, శంకరప్ప పుల్లప్ప, భారీ ఎత్తున తెదేపా జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**సింగనమల జూన్ 12 మనంన్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం పెరవలి మరియు నాగులగడ్డం తాండ గ్రామాలలో నిర్వహించారు. వ్యవసాయ రంగంలో అధిక మోతాదు లో ఉపయోగించే ఎరువులు, పురుగు మందులకు స్వస్థి చెప్పి, పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలని రేకులకుంట శాస్త్రవేత్త డాక్టర్ నారాయణ స్వామి శింగనమల మండల రైతులకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలోని ఏడు వందల జిల్లాల్లో రెండు వేల కంటే ఎక్కువగా శాస్త్రీయ బృందాలు గ్రామాలలో పర్యటించి నూతన సాంకేతికత మరియు కేంద్ర రాష్ట్ర వ్యవసాయపథకాలపై సమాచారం, నూతన పద్ధతులు, వంగడాల విషయాలు, డ్రోన్ స్ప్రేయింగ్ తదితర అంశాల పై పాల్గొంటున్నారని డాక్టర్ నారాయణ స్వామి తెలిపారు. పంటల సాగులో అనువైన విత్తనాలు, రకాలు వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు సూచనలు పాటించడం తక్కువ మందుల పిచికారీ తదితర అంశాలు అధిక దిగుబడుల పై ఆధార పడి ఉంటాయి అన్నారు. ప్రతి పంట సాగుకు ముందు పచ్చి రొట్ట ఎరువులు వేయడం ద్వారా భూసారం పెరుగుతుంది అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల అభిప్రాయాలను వారు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వాటి నివారణ చర్యల గురించి చర్చించారు. అలాగే వివిధ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వచ్చే సబ్సిడీ పథకాల గురించి వివరించారు, అలాగే విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు, ఈ కార్యక్రమాన్ని మే 29 నుంచి జూన్ 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నారాయణ స్వామి ఈ కార్యక్రమంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలోపెరవలినాగులగుడ్డం తాండా పంచాయితీ సర్పంచ్ శాస్త్రవేత్తలు డాక్టర్ నారాయణ స్వామి, ఎస్ఎంఎస్ సుధా ,శింగనమల మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్, పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, మౌన ప్రియ వ్యవసాయ విస్తరణ అధికారిణి విశ్వేశ్వరి, రాచేపల్లి,సల్కంచెరువు, శింగనమల, ఉల్లికల్లు రైతు సేవ కేంద్రం అధికారులు, విజయభార్గవి, అనూష, పవన్ కుమార్,విజయ్, ఫయాజ్, ఉమాదేవి, సంధ్య రాణి,అమరేష్,చంద్రకల,అఖిల,వీరనరమ్మ,నవీన్, గ్రామ రైతులు పాల్గొన్నారు

## టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

### కుటుంబంలో ఎంత మంది చదువుకున్న అందిరికి తల్లికి వందనం

**కదిరి రూరల్ 12 (మనం న్యూస్):** కదిరి నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ విద్యార్తి సంఘం ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కదిరి శాసనసభ్యులు కందికుంట ప్రసాద్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విద్యార్థినిలు. అదేవిధంగాకూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పేరుతో ఇచ్చిన హామీ మేరకు ప్రతి విద్యార్థి తల్లితండ్రుల ఖాతాలలో ఒక్కొక్కరికి 15000 చొప్పున ఇంట్లో ఎంతమంది చదువుతున్న పిల్లలకు అందరికీ తల్లికి వందనం పేరుతో డబ్బులు వేయడం జరుగుతుంది దీనికి విద్యార్థులు హర్షిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ,ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేసిన విద్యార్థినులు.విద్యార్థి సంగం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఒక సంవత్సరం పాలన ముగించుకొని రెండో ఏడాదిలో




అడుగు పెడుతున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ విద్యార్థులకు తల్లికి వందనం ఎంతమంది ఒక కుటుంబంలో చదువుతున్న అందరికీ తల్లి వందనం నగదును జమ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను రూపు కల్పన చేసి ప్రజలకు అండదండగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేసారు.

## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కొత్తచెరువు జూన్ 12 మనంన్యూస్** : క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొత్తచెరువు మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వంద రోజులు టీవీ ఇంటెన్సెస్ పై డాక్టర్ సునీల్, డిటిసి సూపర్వైజర్ హబీబ్ భాషా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము చేయరాదని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండవలెనని ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము, పౌష్టికారము కొరకు రూ 6000 అందజేస్తారని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై టి బి పరీక్షలు చేస్తారని తెలిపారు. వ్యక్తి గత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. కార్యక్రమములో వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం...




**గోరంట్ల జూన్ 12 మనం న్యూస్** : అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలం, మందలపల్లి సెక్టార్ భూచేపల్లి గ్రామంలో ఐసీడీఎస్సూపర్వైజర్నాగరాణిఆధ్వర్యంలోసామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 3 సంవత్సరాలు నిండిన పిల్లలనువారి తల్లులను అంగన్వాడి సెంటర్ కు ఆహ్వానించి ,సెంటర్ నందు సరస్వతిపూజ కార్యక్రమం పిల్లలందరికీ అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్వాడి పిలుస్తోంది ప్రోగ్రామ్ లో భాగంగా గ్రామం లో ర్యాలీ నిర్వహించి అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లీలావతమ్మ ,అరుణ ,భాగ్యమ్మ , సాలెమ్మ ,తల్లులు ,పిల్లలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాయితీ వేరుశెనగ కోసం ఎదురుచూస్తున్న రైతులు

**కుందుర్పి,జూన్ 12,మనంన్యూస్:** మండలంలో ఎక్కువగా వేరుశెనగ కాయలు పండించే రైతులు ఉన్నారు.ప్రస్తుతం వర్షాలు బాగా పడుతు న్నాయి. ఈ సారి రైతులు ముందుగానే తమ పొలాలను దుక్కి దున్ని చదును చేసి విత్తనాలు విత్తుకోవడానికి రెడీగా ఉంచుకొన్నారు.ఇటీవల ప్రభుత్వం రాయితీ విత్తనాలు రైతులకుఅందించేందుకుపూర్తిఏర్పాట్లుచేసిమండలంలో కొన్ని సచివాలయాల్లోపంపిణీచేశారు.అయితే మండలం లోని నిజవల్లి సచివాలయానికి ఇప్పటివరకు రాయితీ వేరుశెనగ కాయలు రాలేదు.ఇక్కడి రైతులు రాయితీ వేరుశెనగకాయకోసం రైతులు వేచి చూస్తున్నారు. కొంతమంది రైతులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలపై నమ్మకం సన్నగిల్లి కర్ణాటకలోని చెలకేరవెళ్లి తీసుకొని వస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మా గ్రామానికి రావలసిన రాయితీ వేరుశనగ విత్తనాల స్టాక్ ను తెప్పించి రైతులకు ఇబ్బంది లేకుండా పంపిణీ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# సంక్షేమ అభివృద్ధికి కృషి చేయండి

### మెప్మా పిడి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి జూన్ 12 మనం న్యూస్ :**
మహిళా సంక్షేమాభివృద్ధికి పాటుపడాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మేప్మా అధికారులకు సూచించారు. పుట్టపర్తి లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఎదురుగా పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలోని పీడీ నూతన కార్యాలయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాలను పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని వీటిని ప్రజలకు తెలియజేశాల్సిన బాధ్యత మహిళా సంఘాలపై ఉందన్నారు. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు రామాంజనేయులు రామారావు లక్ష్మీపతి గంగాధర్ నాయుడు సామకోటి ఆదినారాయణ లాయర్ హరికృష్ణ సూర్యనారాయణ రామాంజనేయులు అబ్దుల్లా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సందర్శించారు. ఐసిడిఎస్ కార్యాలానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డికి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి పిడి శ్రీదేవి పుష్పగుచ్చం అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో చాలా చోట్ల అంగన్వాడి కేంద్రాల్లో పర్యవేక్షణ కరువైందని ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా గర్భిణీ మహిళకు, బాల బాలికలకు అందజేయాలని ఎమ్మెల్యే ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ అంగన్వాడి కేంద్రాలు అవసరమో తనకు వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు తీసుకుంటున్న చర్యలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమ అభివృద్ధికి ఎన్నో కోట్లు ఖర్చు చేస్తోందని వీటిని సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత మహిళా శిశు సంక్షేమ అధికారులపై ఉందని గుర్తు చేశారు. అంగన్వాడి కేంద్రాలను అధికారులు అప్పుడప్పుడు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు.

పుట్టపర్తి ఖజానా కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి లోని జిల్లా ట్రెజరీ కార్యాలయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి సందర్శించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో రిజిస్ట్రేషన్ అవుతున్న భూములకు రావాల్సిన ప్రభుత్వ నిధులు పుట్టపర్తి జిల్లా ఖజానా కార్యాలయంలో సుమారు ఐదు కోట్లకు పైగా నిధులు నిలిచిపోయాయని ఆ నిధులను పుట్టపర్తి మున్సిపాలిటీ కార్యాలయానికి బదిలీ చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఖజానా అధికారులకు సూచించారు. గత కొన్ని ఏళ్లుగా పుట్టపర్తి మున్సిపాలిటీకి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి రావాల్సిన ప్రభుత్వ ఆదాయ పీజు జిల్లా ఖజానా కార్యాలయంలో పెండింగ్లో ఉందని ఆ నిధులను పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి మళ్లించాలని కోరారు. మరో ఐదు మాసాల్లో పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ శతజయంతి వేడుకలు రానున్నాయని గుర్తు చేశారు. పుట్టపర్తిలో రోడ్లు త్రాగునీరు వీధిలైట్లు నగర పరిశుభ్రత పట్టణ సుంద్రీకరణ పనుల కోసం నిధులు అవసరమని వెంటనే బుక్క పట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి జిల్లా ట్రెజరీ కార్యాలయానికి జమ అయిన ప్రభుత్వనిదులు సకాలంలో పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి విడుదల చేయాలని ఎమ్మెల్యే జిల్లా ట్రెజరీ అధికారికి ప్రత్యేకంగా కోరారు. జిల్లా ఖజానా కార్యాలయంలో ఉన్న రిజిస్ట్రేషన్ భూముల నుంచి కట్టించుకున్న ప్రభుత్వ ఆదాయ ఫీజును ఆరు నెలలకు సంబంధించిన నిధులను వెంటనే పుట్టపర్తి మున్సిపాలిటీకి విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన బకాయిలను దశలవారీగా అందజేస్తామని ఎమ్మెల్యేకు భరోసా ఇచ్చారు



## ఘనంగా శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో 5వ వార్షికోత్సవం వేడుకలు

**అమడగూరు జూన్ 12. మనం.న్యూస్:**
మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమం నేటితో 5 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమం నందు వృద్ధులు, పలువురు ప్రముఖులు సమక్షంలో ఘనంగా 5వ వార్షికోత్సవం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు,దాతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వృద్ధుల సమక్షంలో చిరునవ్వులతో కేక్ కట్ చేసి సంబ



రాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం గత 5 సంవత్సరాల నుంచి అందరి సహకారంతో దిగ్విజయంగా కొనసాగుతుందని, వృద్ధాశ్రమం స్థాపించి 5 వసంతాలు పూర్తి చేసుకుని వృద్ధులకు ఎప్పటికప్పుడు ఏలోటు లేకుండా తన సొంత కుటుంబం లాగా భావించి సేవలు అందించిన ఆశ్రమ నిర్వాహకురాలు అరు ణజ్యోతికి శుభాభివందనాలుఅనితెలియజేశారు. అనం తరం వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ వృద్ధాశ్రమానికి ఎప్పటికప్పుడు ప్రోత్సాహం,సహాయం అందించి ముందుకు నడిపించిన ప్రతిఒక్కదాతలకు,ప్రముఖులకు,మండల పాత్రికేయులకు,కుటుంబసభ్యులకుశ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంతరపున కృతజ్ఞత ధన్యవాదాలు అని అన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం : సూపర్వైజర్ లీలావతి

**అగళి,జూన్ 12 మనం న్యూస్ :** మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో గురువారం ఆయా గ్రామ నాయకుల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లో ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్ పరిధిలో అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా 12వ తేదీ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము అన్ని అంగన్వాడి సెంటర్ పరిధిలో చేయాలి అని ఐసిడిఎస్ సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆదేశించారన్నారు. అందులో భాగంగానే గురువారం ఐదేళ్ల లోపు పిల్లలకు కాన్వెంట్ కు పంపవద్దు అంగన్వాడి ముద్దు, అయిదేళ్లలోపు వయసున్న బాల బాలికలు



అంగన్వాడీలో ఉండాలి ఎ ఐదేళ్లపై వయసున్న బాల బాలికలు పాఠశాలలో ఉండాలి. అన్న నినాదాలతో గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఐదేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీలో చేర్చుకొని సామూహిక అక్షరాభ్యాసకార్యక్రమంనిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, పంచాయతీ పరిధిలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలుసావిత్రమ్మ,రంగమ్మ,అనసూయమ్మ, నరసమ్మ,రమామని,వెంకమ్మ, సుధారాణి, పార్వతమ్మ, సుశీలమ్మ, పద్మ, సుజాత, గీత, భారతి, అనిత లక్ష్మి, గంగమ్మ, తిమ్మక్క,లక్ష్మి, రమ్య, రంగలక్ష్మి, వీణ, రమాదేవి, శిల్ప,భాగ్యమ్మ, జయమ్మ, లక్ష్మీ నరసమ్మ, అరుణ,మంజుళ, లక్ష్మి,రూప, పుట్టతాయమ్మ, రత్నమ్మ, గంగమ్మ, అలివేలమ్మ, ఆయాలు ,ఆశా కార్యకర్తలు, అంగన్వాడి చిన్నారులు, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వ ఏడాదిపాలనపై ఘనంగా విజయోత్సవ ర్యాలీ



**అగళి,జూన్ 12 మనంన్యూస్:** అగళి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహం నుండి గురువారం ఉదయం11గంటలకుప్రారంభించి వాడవాడలా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ పాలనను కొనియాడుతూ ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.తొలుత మండల టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి పంచిపెడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఏడాది నా సందర్భంగా మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు సుపరిపాలనకు ఏడాది విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. మండల టిడిపి కన్వీనర్ కుమారస్వామి మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ప్రభుత్వం అన్నారు. జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ ఏడాది క్రితం ఉన్న వైయస్సార్సీపి ప్రభుత్వ అరాచక పాలనను అంత మొందించి సైకో జగన్ ను ఇంటికి పంపి కూటమి ప్రభుత్వం కొలువుదీరి సుపరిపాలనను అందిస్తూ నేటికీ సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా సంబరాలుజరుపుకుంటున్నామని అన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో మండల ప్రజలు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# మహిళలకు స్వేచ్ఛ లేకుండా పోయింది.. కారణం సరైన చట్టాలు లేక పోవడమే...

### మహిళా సమాఖ్య నేతల ఆరోపణ

**అనంతపురం జూన్ 12 మనంన్యూస్ ప్రతినిధి** : అనాది నుండి నేటివరకు మహిళలకు స్వేచ్ఛా వాతావరణం కరువైందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా శాఖ నేతలు ఆరోపించారు..ఈ మధ్య కాలంలో ముఖ్యంగా ఎస్.సి.ఎస్.టి, మైనారిటీ మహిళలపై అత్యాచారాలతో పాటు హత్యలు జరగడానికి కారణం పాలకుల నిర్లక్ష్యమేనని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అనంతపురం జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పద్మావతిలు పేర్కొన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో తరుచూ ఇలాంటి దురదృష్టకరమైన సంఘటనలు జరగడానికి ప్రధాన కారణం పాలకుల నిర్లక్ష్యమేనన్నారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలను అరికట్ట డానికి కఠిన చట్టాలు లేవన్నారు.గంజాయి విక్రయం, వినియోగంపై గల చట్టాల కంటే కఠినమైన చట్టాలను ప్రభుత్వం తీసుకు రావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అదేవిధంగా ప్రభుత్వాలు మహిళలను ఆకట్టుకోవడానికి ఉచిత గ్యాస్, బస్ ప్రయాణము తదితర వాటిని ప్రవేశ పెడుతున్నారన్నారు. వాటితో పాటు మహిళా రక్షణ కోసం ఇతర దేశాలలో అమలవుతున్న చట్టాలపై పరిశోధన చేసి మన రాష్ట్రంలో అమలుకు ప్రయత్నించాలని సూచించారు. కార్యక్రమం లో మహిళా సమాఖ్య నాయకురాలు యశోదమ్మ, అరుణ, నాగమ్మ, లీలావతి, ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే స్వర్ణాంధ్ర సుపరిపాలన సాధ్యం

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో సంబరాలు



**పుట్టపర్తి జూన్ 12 మనం న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే స్వర్ణాంధ్ర సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గురువారం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల ఆంధ్ర ప్రదేశ్‌రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం చెసిన అప్పుల భారం నుంచి కూటమి ప్రభుత్వం బయట పడి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో రూ 3000 లు ఉన్న పింఛన్ ను కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే రూ 4000లకు పెంచి ప్రతి నెల సూర్యుడు అస్తమించేలోగా పేదలకు అందజేస్తోందని తెలిపారు.మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందజేస్తోందని అన్నారు. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ద్వారా 16,346 టీచర్ పోస్టులను భర్తీ చేపడుతోందని పేర్కొన్నారు . ఈరోజు తల్లికి వందనం పథకం ద్వారా తల్లి ఖాతాలో రూ 15 వేలు జమ చేసినట్లు తెలిపారు. ఈ నెల 21 న అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాలో రూ.7వేలు ప్రభుత్వం జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు చిరకాలం గుర్తు పెట్టుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం సర్వనాశనం అయిందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమం ,అభివృద్ధి రెండు కళ్ల లాగా అమలు చేస్తోందని అన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను , ఆంధ్రప్రదేశ్ ప్రగతికి అన్ని విధాలుగా అండగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోడీని ప్రజలు ఎల్ల ప్పుడూ గుర్తు పెట్టుకోవాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామాంజినేయులు,రామారావు,లక్ష్మీపతి,గంగాధర్ నాయుడు, సామకోటి ఆదినారా యణ , విజయకుమార్ ,శ్రీరామ్ రెడ్డి, శ్రీరామ్ నాయక్ , బొమ్మయ్య , బెస్త చలపతి,టీడీపీయువనాయకుడుఅంబులెన్స్ రమేష్, బిజెపి నాయకులు లాయర్ హరికృష్ణ , పుట్టపర్తి బిజెపి నగర అధ్యక్షుడు రామాంజినేయులు , సూర్యనారాయణ ,టీడీపీ మహిళా నాయకురాలు భాగ్య, మాధవి, రాధ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ హామీలు కోటలు దాటుతున్నాయి..

- అమలులో మాత్రం గడపలు కూడా దాటలేకున్నాయి
- తల్లికి వందనం పథకం కాదు తల్లులను వంచన చేసిన పథకం
- పి.ఎస్.యు. విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర




**ధర్మవరం జూన్ 12 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వ హామీలు కోటలు దాటుతున్నాయని, అమలులో మాత్రం గడపలు కూడా దాటలేక పోతున్నాయని పి.ఎస్.యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పి. ఎస్. యు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.ఎస్.యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కోతల ప్రభుత్వంగా మారిందన్నారు.తల్లికి వందనం అమలులో ఇది తేటతెల్లమైందన్నారు. కూటమి ప్రభుత్వ హామీలు చూస్తే కోటలు దాటుతున్నాయని, అమలులో మాత్రం గడపలు కూడా దాటలేక పోతున్నాయన్నారు.ఇది తల్లికి వందనం పథకం కాదు తల్లులను వంచన చేసిన పథకమన్నారు. విద్యార్థులందరికీ రు.15 చొప్పున ఒక ఇంటిలో ఎందరుంటే అందరికీ ఇస్తామని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టారన్నారు. అయితే నేడు రు.13వేలతో సరిపెట్టారన్నారు. ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున జమ చేస్తానని చెప్పి తల్లులను వంచనకు గురి చేయడం లో వైకాపా, కూటమి ప్రభుత్వాలు దొందు దొందుగా కనిపిస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్యను యూడైస్ కోడ్ రూపంలో రాష్ట్రాల వారీగా పాఠశాల విద్యార్థుల సంఖ్యను అధికారికంగా మెయింటైన్ చేయడం జరుగుతోందన్నారు. అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల సంఖ్య 87 లక్షల 41 వేల 885 అని వెబ్ సైట్ లో గణాంకాలు చెబుతున్నాయన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 67 లక్షల 27 వేల 164 అని ప్రకటన చేసి వారికి కేవలం 8,745 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేయడం దారుణమన్నారు..రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యూడైస్ కోడ్ చూపుతున్న అధికారిక లెక్కల ప్రకారం చూస్తే రాష్ట్రంలో ఇంకా 20 లక్షల 14 వేల 819 మంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 87 లక్షల 41 వేల 885 విద్యార్థులకు కేటాయించాల్సిన 13 లక్షల 112 వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేసి తమ తప్పును ఒప్పుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ తప్పుదు లెక్కల వల్ల అర్హత ఉండి కూడా అర్హతను కోల్పోతున్న మిగిలిన 20 లక్షల 14 వేల 819 మంది విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.ఎస్.యునాయకులుభాస్కర్, మునేంద్ర, సతీష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వాణిజ్య పంటలు సాగు చేయాలి : డాక్టర్ భీమిరెడ్డి అంజన్ రెడ్డి టీ.సీ



**రాప్తాడు, జూన్ 12, మనంన్యూస్:** రైతులు సాంప్రదాయ పంటలు తోపాటు... వాణిజ్య పంటలు సాగు చేయాలని పట్టు పరిశ్రమ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ భీమిరెడ్డి అంజన్ రెడ్డి పిలుపు నిచ్చారు. టెక్నికల్ అసిస్టెంట్ అంజన్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరానికి పది పంటలు ఇచ్చే పంట ఒక సెరికల్చర్ (పట్టు పరిశ్రమ )మాత్రమే అన్నారు. పట్టు రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక రాయితీలను అందిస్తున్నది. మల్బరీ మొక్క నాటడానికి ఎకరాకు ఓసి, బీసీ రైతులకు రూ.23,500 ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ. 27, 000 మంజూరు చేస్తున్నా మన్నారు. పట్టు పురుగుల పెంపక షెడ్డు నిర్మాణానికి ఓసి, బీసీ రైతులకు రూ.3,17,000,ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.4,05,000 వరకు మంజూరుచేస్తున్నా మన్నా రు. ఇవేకాక షూట్ నిర్మించడానికి, ప్లాస్టిక్ చంద్రికలకు, ఇతర యంత్రాలకై అనేక రాయితీలను అందిస్తున్నది. పట్టు గూళ్ళు మార్కెట్ కు తీసుకెళ్ళి నపుడు వాస్తవ ధరకు అదనంగా కేజీకి రూ. 50 ఇన్సెంటివ్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది. ఈవిధంగా ప్రభుత్వం ప్రతి దశలో పట్టు రైతులకు అండగా నిలుస్తుంది. గత విధానాలతో పోలిస్తే ప్రస్తుతం పట్టు పురుగులు పెంపకంలో అనేక అధునాతన మార్పులు వచ్చాయి. తక్కువ మానవ వనరులతో, కొమ్మ మేత (షూట్ రేరింగ్) పద్ధతిలో పట్టు పురు గుల పెంపకం చేపట్టి కేవలం పద్దెని మిది రోజులలో మంచి దిగుబడి పొందవచ్చు. 1 రకం మల్బరీ రకం పెంచడం వలన అధిక దిగుబడులు పొందవచ్చు. ఇప్పు డిప్పుడే యువ రైతులు పట్టు పరిశ్రమ వైపు మొగ్గు చూపుతు న్నారు. పట్టు రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు సూచనలు అందించడానికి సెరికల్చర్ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు. రైతులలో అవగాహన కల్పించడానికి ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు . ఆసక్తిగల రైతులు 8978789108 చరవానికి సంప్రదించి మరిన్ని వివరాలను తెలుసుకొని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అగ్ని వీర్ మురళి నాయక్ తల్లిదండ్రులను పరామర్శ

- మాజీ ఎమ్మెల్యే సాయి ప్రతాప్ రెడ్డి



**గోరంట్ల జూన్ 12 మనం న్యూస్** : భారత్ పాక్ సరిహద్దు జమ్మూ కాశ్మీర్లో ఆపరేషన్ సింధూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన అగ్ని వీర్ మురళి నాయక్ తల్లిదండ్రులను గోరంట్ల మండలం కల్లి తండాలో గురువారం ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రతాపరెడ్డి అగ్ని వీర్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి తల్లిదండ్రులు పరామర్శించారు అనంతరం మురళి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రతాప్ రెడ్డి లక్ష రూపాయలు అందజేశారు అనంతరం సాయి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ శారీరకంగా చనిపోయిన అందరి గుండెల్లో బతికే ఉన్నాడని ఇలాంటి బిడ్డను కన్నా మీరు పుణ్యాత్ములు అంటూ కొనియాడారు ప్రధానమంత్రి మోడీ మురళి నాయక్, పరమవీరచక్ర అవార్డు ఇవ్వాలని కోరారు అనంతరం అగ్ని వీర్ మురళి నాయక్ సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రతాప్ రెడ్డి వెంట సమాజ సేవకులు వెంకట శివారెడ్డి విజయలక్ష్మి ఎస్ ఎల్ వి ఫంక్షనల్ యజమాని సురేంద్ర నాథ్ రెడ్డి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గుత్తి పది సప్లిమెంటరీ ఫలితాలలో సత్తా చాటిన కెఎస్కె ట్యూషన్ సెంటర్ విద్యార్థులు



**గుత్తి రూరల్ జూన్ 12 మనంన్యూస్** : గుత్తి ఆర్ఎస్‌లో స్థాపించిన కెఎస్ కె ట్యూషన్ సెంటర్ల నందు గురువారం విడుదలైన పది సప్లిమెంటరీ ఫలితాలలో కె ఎస్ కె ట్యూషన్ సెంటర్ విద్యార్థుల ప్రతిభ చాటారు. దీంతో కె.ఎస్.కె ట్యూషన్ సెంటర్ల అధినేత సునీల్ కుమార్ మాట్లాడుతూ.. పదోతరగతి సప్లమెంటరీ పరీక్షలు 30 మందికి పరీక్షలు రాయిగా 30 మంది ఉత్తీర్ణత సాధించి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక ట్యూషన్ సంస్థ కె ఎస్ కె ట్యూషన్ సెంటర్ అని , ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలని మున్ముందు కూడ విద్యార్థులందరూ ఉన్నత స్థాయిలో రాణించాలని ,మమ్మల్ని నమ్మి ట్యూషన్ లో చేర్పించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు. అలాగే ఇందుకు కృషిచేసిన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకుకెఎస్కెవిద్యాసంస్థల అధినేత సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో డ్రోన్ కెమెరాలతో నిఘా

**అనంతపురం క్రైమ్ జూన్ 12 మనంన్యూస్ :** ఆయా సబ్ డివిజనల్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో సంబంధిత సీఐ / ఎస్సై ల సమక్షంలో డ్రోన్ల ద్వారా శివారు ప్రాంతాలు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా డ్రోన్ల ద్వారా పరిశీలించారు. పట్టణాల సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డు కట్టు వేస్తున్న పోలీసులు. పేకాట, చైన్ స్నాచింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం/గంజాయి సేవించే వారిపై నిఘా వేసి చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా... ఎన్ఫోర్స్మెంటు వర్క్ లో భాగంగా ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లను గుర్తించి ఫైన్లు విధిస్తున్నారు



## కూటమి ప్రభుత్వం ఏడాది పాలన : సంబరాలు జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు





**చెన్నేకొత్తపల్లి జూన్ 12 మనం న్యూస్:** ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు చేసుకున్న కూటమి నాయకులురాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం పేరూరు గ్రామం లో రాప్తాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు కూటమి నాయకులు గురువారం తెలుగుదేశం ప్రజా పాలనకు నాంది పలికిన శుభదినం సందర్భంగా మండల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల సీనియర్ నాయకులు రామూర్తి నాయుడు, హిందూపురం పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, పరందామా యాదవ్, కన్వీనర్ సుధాకర్, మారుతీ, శ్రీధర్ నాయుడు, బ్రహ్మ, పేరూరు నాయకులు,తదితర ముఖ్య,నాయకులు వివిధ అనుబంధ కమిటీ నాయకులు,యువత పాల్గొని సంబరాలను ఘనంగా చేసుకోవడం జరిగింది జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం "కూటమి" ప్రభుత్వం వర్ధిల్లాలి పరిటాల సునీతమ్మ నాయకత్వం వర్ధిల్లాలి.. అంటూ నినాదాలు చేయడం జరిగింది.

## విశాఖ ఉక్కులో తొలగించిన 2500 మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ - అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన




**అనంతపురం జూన్ 12 మనం న్యూస్ ప్రతినిధి :** విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపు మేరకు గురువారం జిల్లా సమితి ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ప్రాణత్యాగం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కును అడ్డగోలుగా అమ్ముతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు హక్కుగా భావించే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేయాలని చూస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తానా అంటే రాష్ట్ర ప్రభుత్వం తందానా అంటోందని ఆయన ఎద్దేవా చేశారు. వేలాది ఎకరాలు భూములు ఇచ్చిన రైతులను, కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. విశాఖ ఉక్కుకు ప్రత్యేక ప్యాకేజీ బడ్జెట్ ను కేంద్రం నుండి తెచ్చామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిలో ప్రైవేటీకరణకు సహకరిస్తోందన్నారు. ప్రైవేటీకరణ జరగనీయ మని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లు చెబుతున్నాకేంద్రప్రభుత్వంమొండి వైఖరి అవాలంభి స్తోందన్నారు.( ప్రైవేటీకరణలో భాగంగా 2500 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించాం న్నారు. 2500 కుటుంబాలను రోడ్డుపాలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రైవేటీకరణను నిలుపుదల చేసి సొంత ఘనులు కేటాయిం చాలన్నారు. తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో తమ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం కాగల వన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రామకృష్ణ,నాయకులు వేణుగోపాల్,అక్బర్, నారాయణ,శివకృష్ణ, కృష్ణానాయక్,దుర్గాప్రసాద్,ప్రశాంత్,రమేష్,నరసింహ పాల్గొన్నారు.

## విమాన ప్రమాదం కారణంగా పుట్టపర్తిలో 13న జరగాల్సిన ర్యాలీ వాయిదా : 14న విజయోత్సవ ర్యాలీ

**పుట్టపర్తి జూన్ 12 మనం న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తిలో 13 న జరగాల్సిన విజయోత్సవ ర్యాలీని 14 కు మార్పు చేసినట్లు అహమ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా విజయోత్సవాలు ఒకరోజు వాయిదా పడినట్టుమీడియా ప్రతినిధులకు టిడిపి శ్రేణులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు..14 న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తిలో పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వ విజయోత్సవ ర్యాలీటీడీపీ మిత్ర పక్షమైన బిజెపి, జనసేన లతో కలసి విజయోత్స సంబరాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తిలో శుక్రవారం జరగాల్సిన ర్యాలీని వాయిదా వేసి 14 న శనివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు తెలిపారు. ఈ విజయోత్సవ ర్యాలీ ఉదయం 10.30 గంటలకు పుట్టపర్తి మున్సిపాలిటీలోని సత్యమ్మ ఆలయం నుంచి ప్రారంభమవుతుందని అన్నారు. సత్యమ్మ ఆలయంలో సత్య దేవతకు కు పూజలు నిర్వహించి అక్కడి నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా విద్య గిరి ఈశ్వరమ్మ పాఠశాల వరకు పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి విజయోత్సవ ర్యాలీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దయచేసి ఈ విజయోత్సవ ర్యాలీకి నియోజవర్గంలోని కూటమి పార్టీ లోని టీడీపీ మిత్ర పక్ష పార్టీలు బిజెపి, జనసేన ,టీడీపీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డిలు పిలుపునిచ్చారు స్థానిక టీడీపీ ప్రజా ప్రతినిధులు,టీడీపీ, బిజెపి, జన సేన నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు హాజరు కావాలని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము.

## ఏరువాక పౌర్ణమి రోజు... రైతు భాస్కర్ రెడ్డి ఇంటి ముంగిట వికసించిన బ్రహ్మ కమలం....

**గోరంట్ల జూన్ 12 మనం న్యూస్ :**
బ్రహ్మ కమలం ఒక దైవిక పుష్పం. ఇది చాలా అరుదైన పుష్పం.. రాత్రిపూట వికసించి ఉదయానికి వాడిపోయే ప్రత్యేకత దీనికి ఉంది. బ్రహ్మ కమలం మతపరమైన ప్రాముఖ్యం, పౌరాణిక నేపథ్యం ఉంది.రైతు పండుగ ఏరువాక పౌర్ణమి రోజు రైతు ఇంటి ముంగిట ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వంద పుష్పాలు వికసించాయి. గోరంట్ల మండలం కమ్మవారి పల్లి పంచాయతీ ఎర్రయ్య గారి పల్లి లో కుల్లాయి రెడ్డి కుమారుడు భాస్కర్ రెడ్డి నిర్మలమ్మ దంపతులు తమ ఇంట్లో ముంగిట కొంత కాలం క్రితం బ్రహ్మకమలం చెట్టును నాటారు. ఏరువాక పౌర్ణమి రోజు బుధవారం మరియు మరియు గురువారం ఏకంగా దాదాపు వంద పువ్వులు ఒకేసారి గుత్తులు గుత్తులుగా వికసించడంతో గ్రామ ప్రజలు చూసి తరిస్తున్నారు. ఇంట్లో బ్రహ్మ కమలం ఇన్ని పువ్వులు



పూయడం చాల సంతోషంగా ఉందని భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. హిమాలయ పర్వతాలు, శీతలప్రదేశాలలో సంవత్సరానికి ఒకే ఒక్కసారి వికసించే అరుదైన బ్రహ్మ కమల పుష్పం. అరుదుగా... రైతు పండుగ రోజు మండల పరిధిలోని ఎర్రయ్య గారి పల్లి భాస్కర్ రెడ్డి గృహం వద్ద వికసించింది. బ్రహ్మ కమల వికాసంతో సుగంధపు వాసనతో వెదజల్లింది. పౌర్ణమి రోజున బ్రహ్మ కమల వికాసం ఎంతో ఆనందదాయకమని కుటుంబ యజమాని భాస్కర్ రెడ్డి తెలిపారు. భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు బ్రహ్మ కమలం చెట్టు వద్ద ప్రత్యేక పూజలు మహా మంగళ హారతి నిర్వహించి తమ గృహంలోని పూజ గదిలో సుగంధ పరిమళం వికసిస్తున్న పూలను ఉంచి పూజలు నిర్వహించారు . బ్రహ్మ కమలం చూడాలంటే అదృష్టం ఉండాలని అందరి చెబుతుంటారు. భారతీయ సంస్కృతిలో దీనికి చాల ముఖ్యమైన స్థానం ఉంది. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మ కమలం పై బ్రహ్మ దేవుడు కూర్చుని ఉంటాడు. అలాగే దీనిని కింగ్ హిమాలయన్ ఫ్లవర్స్ అని పిలుస్తారు. దీనిలో అనేక ఔషధ గుణాలు కూడా ఉంటాయి. పరమ శివుడికి బ్రహ్మకమలం చాలా ఇష్టమని పురాణాలు చెబుతున్నాయని రైతు భాస్కర్ రెడ్డి తెలిపారు.